THE ANDHRA PATRIKA - MADRAS

ఆంధ్రపత్రిక

పేజీలు వెల 1 అణా.

Regd No M. 1118 సంపుటం 40 సంచిక 40 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 11-5-1953

పాలాం విమాన ప్రమాద కారణాల విచారణకు ప్రత్యేక సంఘ నియామకం —2 వ పేజీ

గిడ్డంగి కార్మికుల సమ్మె ఫలితంగా విశాఖ రేవులో సరుకుల దిగుబాటుకు ఆటంకం 4—వ పేజీ

వచ్చే అక్టోబరునుంచి 70 వేల గ్రామాల అభివృద్ధికి అవిరళ కృషి

'హైద్రాబాద్ ముమ్మాటికీ ఆంధ్ర నగరమే'

ఫూల్‌చంద్ గాంధీ ప్రకటనను ఖండిస్తూ వరొక మహారాష్ట్ర ప్రముఖుడు దేశపాండే ఉద్ఘాటన

హైదరాబాదు, మే 9 హైదరాబాదుపై మహారాష్ట్రులకు హక్కున్నదనీ, అది ఐక్య మహారాష్ట్రానికి చేరాలనీ మాజీమంత్రి ఫూల్‌చంద్ గాంధీగారు నిన్నటిదినం మరాఠ్వాడా సాహిత్య పరిషత్తువభలో వెల్లడించిన వాదాన్ని స్వయం మహారాష్ట్రుడున్ను, సంయుక్త మహారాష్ట్ర మహాసభ అధ్యక్షుడున్ను, హైదరాబాదు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడున్ను అయిన వి. డి. దేశపాండేగారు గట్టిగా ఖండిస్తూ నేడొక ప్రకటన చేశారు

ఐక్యమహారాష్ట్రిశాసనసభనుమహారాష్ట్రి శాసనసభ్యుడూ, ఒక్క ఇమిడిగా ఉన్న శ్రీమంతుడూ నివసిస్తూ ఉంటే వారిని ఉద్దేశించిందనీ, బృహన్మహారాష్ట్రము నేడు దేశంలోని వివిధ ప్రాంతాలలో చెదలుచెదలుగా ఉన్న మరాఠీ మైనారిటీలను ఉద్దేశించిందనీ, అటువంటి ప్రాంతాలు ఐక్యమహారాష్ట్రంలోకి కలిసినట్లే అళకబడుదునీ ఆయన చెప్పారు. హైదరాబాదునగరం అత్యధికాలు ఆంధ్రులేననీ, పేదలు గాక లోతో శేషైనా నిజాంరాష్ట్రపు హైదరాబాదు రాజధాని కొనసాగడానికి మహారాష్ట్రులుకూడ హర్షించాలని దేశపాండేగారు కచ్చితంగా చెప్పారు

'నేనలా చెప్పలేదు'

ఫూల్‌చంద్ గాంధీ వివరణ

న్యూఢిల్లీ, మే 9: హైదరాబాదు నగరాన్ని మహారాష్ట్రులకు అంటగట్టుతూ తాము మొన్నటి మరాఠ్వాడా సాహిత్యపరిషత్సభలో చెప్పినట్లు త్రికరణశుద్ధిగా పేడుప్పటంగా ఖండించారు. నేనలా చెప్పలేదనీ, ఏదో సందర్భంలో ఏదో అంశే దాని నిజ నిజేలద్దు ఆపార్థంగా తీసుకొన్నారనీ ఆయన చెప్పారు.

నాయకత్వంకోసం అమెరికా ప్రాకులాట

బ్రిటిష్ కార్మిక సభ్యుని ఆరోపణ

ఫ్రాంక్‌ఫర్ట్, మే 9: చరుకబాదు పద్ధతులతో, తేలిగ్గా ప్రపంచ నాయకత్వం పొందాలని అమెరికా ప్రయత్నం చేస్తున్నట్లు ఇచ్చట సమావేశమయ్యున్న పారిస్ కౌన్సిల్‌లో మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రతి నిధుల్లో ఒకడు, కార్మికపక్షం విదేశాంగ వ్యవహార నిపుణుడు అయిన డెన్నిస్ హీలీ అమెరికాను నిందించాడు.

ఈ అమెరికాలతో కలిసి పనిచేయడం పారిపోవారికి కష్టంగా నూ వుంది అయితే వారితో కలిసి పని చేయకపోతే ఇచ్చట జరిగేదీ ఏమీలేదు అని ఆయన అన్నప్పుడు సభ్యులకు నవ్వు వచ్చింది

సుశిక్షితులైన నిపుణులు, ఇతర సేవకులు 85 వేలమంది కావాలని నెహ్రూ ఉద్బోధ

ప్రజాసహకార సేకరణ సలహాసంఘంలో ప్రధాని వివరణ: పాఠ్యగ్రంథాలలో పంచవర్షప్రణాళికకు స్థానం?

న్యూఢిల్లీ, మే 9 "గ్రామాలను అభివృద్ధిచేయడానికి గాను తయారుచేసిన 'జాతీయ విస్తరణ పథకం' దేశమునందలి గ్రామీణులలో నాల్గవభాగానికి వర్తిస్తుంది. పందవర్ష ప్రణాళిక కాలంలో 120 వేల గ్రామాలు ఈపథకంక్రిందికి వస్తాయి ఇంతగొప్పపథకాన్ని యిదివరకెన్నడూ చేపట్టివుండలేదు," అని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ప్రకటించారు

'ఈ పథకాన్ని రాష్ట్రీయ ప్రభుత్వాలకు పంపడమైనది వచ్చే అక్టోబరు 2 న ఈ పథకాన్ని ప్రారంభింపదలుస్తున్నాము. ఈ పథకం గ్రామాలను అమూలంగా అభివృద్ధిచేసే పథకము 70 వేల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకమైన కృషిజరుగుతుంది ఈ పథకానికి వివిధ రకాల టెక్నీషియన్లు సుశిక్షితులను యితర సేవకులు 85 వేలమంది కావలసివస్తారు. కనుక ఈ పథకంయొక్క విస్తారమైన ప్రయోజనం కలిగే అవకాశం వున్నది' అని ప్రధాని పండిత నెహ్రూ ప్రజాసహకార సమీకరణ సల్లహాసంఘ సభలో అన్యాపదేశ విశేషిస్తూ ప్రకటించారు.

పందవర్ష ప్రణాళికకు ప్రజా సహకారం సమీకరించేందుకుగాను ఈ సలహాసంఘాన్ని గత సంవత్సరం నియమించారు. నేటి సలహాసంఘ సభకు కూడా అధ్యక్షుడు, శ్రీ అశోక్ మెహతా, రెవిన్యూ మంత్రి, ఆచార్య రంగా, జ్ఞానీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్, శ్రీ శ్రీ రాయ్, డాక్టర్ హార్దికర్, శ్రీమతి జానకీ తియి, శ్రీ ఆర్. కె. పటేల్, శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ గారలు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, కమ్యూనిటీ ప్రాజెక్టుల నిర్వాహకులు, శ్రీ ఎస్. కె. డే, ప్లానింగ్ కమిషను సలహాదార్లు శ్రీ క్షోణి రామమూర్తి ఫర్ గారలు హాజరయ్యారు

పందవర్ష ప్రణాళికకు ప్రజా సహకారాన్ని సమీకరించేందుకు యింతవరకు తీసుకున్న కార్యక్రమాలను పంపు కార్యదర్శిని శ్రీమతి గుర్గాబాయ్ దేశ్‌ముఖ్ వివరించి ఇలా అన్నది. "భారత పేద కనుమజప్రాపన, చిన్న పిల్లలను కూడ చెట్టెందుకు మహిళల ఉద్యమము, జాతీయ విస్తరణ పథకము ఈ సహకార సమీకరణలో అంతర్భాగాలు స్థానికులకు ఉత్సాహం కలిగించడానికిగాను జాతీయపథకాలను, రాష్ట్రీయ పథకాలను స్థానిక పథకా

(3 వ పేజీ తరువాయి)

కాంబోడియాకు ఇతోధిక స్వపరిపాలనాధికారం

స్వాతంత్ర్యప్రదానానికి ఫ్రాన్స్ హామీ

కాంబోడియా ప్రభుత్వ రాజీనామా

పారిస్ మే 9 కాంబోడియా ప్రభుత్వానికి ఇతోధికమైన స్వయం పాలనాన్ని ప్రసాదిస్తూ అనంతరం ఎప్పుడో స్వాతంత్ర్యాన్ని ఇవ్వగల హామీతో ఫ్రాన్సు నేడు కంబోడియాతో ఒక ఒప్పందాన్ని ప్రకటించింది

ఈ ఒప్పందాన్ని ఇటు ఫ్రెంచిప్రభుత్వము, అటు కంబోడియా ప్రభుత్వమూ ఆమోదిస్తేగాని అమలులోకి రాదు.

లండన్, మే 10 కాంబోడియా మంత్రివర్గ సభ్యులందరూ రాజీనామా ఇచ్చి నట్లు బొగోటానుంచి ఇక్కడికి చేరిన వార్తలు తెలియజేస్తున్నవి.

ఒప్పందం వివరాలు

ఇక ఇప్పుడు ప్రకటించిన ఈ ఒప్పందంలో ఈ అంశాలు ఉన్నాయి (1) కంబోడియా రాజు సూరోడమ్ సీహనుల్ను, కంబోడియా సైన్యాలకు సర్వసేనానిగా ఫ్రాన్సు గుర్తిస్తుంది. కంబోడియా రాజ్యంలో అంతరంగిక మైన శాంతి భద్రతలను కాపాడడానికి అయిన కార్యక్రమాలన్నింటిని ఆయన వహిస్తాయి. (3) దేశంలో న్యాయ సంబంధమైన అన్ని విషయాలలోను కంబోడియా ప్రభుత్వ కార్యనిర్వాహకులు చెల్లుతుంది. కంబోడియాలో ఫ్రెంచి వారి హక్కులన్నింటిని గూడా ఈ ప్రభుత్వం పరిరక్షిస్తుంది. (3) ప్రస్తుతం అమలులో వున్న ఫ్రాంకో-కంబోడియన్ ఒప్పందంలో వున్న ఆర్థిక, రాజకీయమైన అంశాలలో కొన్ని మార్పులను ఫ్రాన్సు చేస్తుంది. ఇంకా అందులో కొన్ని అంశాలను ఫ్రాన్సు-కొరియాంతర్యాలవల్ల అమలు జరపకుండా వాయిదా వేస్తుంది. వాటిని ఇప్పుడు వెంటనే అమలు జరపడానికి ప్రయత్నిస్తుంది.

అయితే, ఈ కొత్తపాటు అంశాలు అమలులోకి రావడం అన్నది ఫ్రాన్సు ఈ ఇండో చైనాలోని ఇతర రాష్ట్రాలు, వియత్నాం, లావోస్‌లతో చేసుకున్న ఒప్పందాలను పురస్కరించుకొని గూడా వుంటుంది.

48 వేల ఉత్తర కొరియన్ ఖైదీలు

స్వగృహాలకు వెళ్ళడానికి నిరాకరణ

టోకియో, మే 10 ఉత్తరకొరియా యుద్ధఖైదీలలో 48 వేలమంది స్వదేశానికి వెళ్లడానికి నిరాకరించేటట్లు సమితివర్గాల ప్రకటనల ద్వారా తెలుస్తున్నది

"బళ్లారి తాలూకాలో కన్నడిగేతరులే అధికసంఖ్యాకులు"

1951 జనాభాలెక్కలు తప్పని ఇద్దరు శాసనసభ్యుల ప్రకటన

బళ్లారి, మే 9, "1951 జనాభా లెక్కలలోని అంకెలు సరి అయినవికావు శ్రీ మిశ్రా విచారణ నిమిత్తం మద్రాసు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా తయారుచేయించిన జనాభా లెక్కలనుబట్టి ఈ తాలూకాలో కన్నడిగేతరులే ఎక్కువ మందున్నట్లు స్పష్టమయింది కనుక ఈ తాలూకా భవితవ్యం నిర్ణయించే సందర్భంలో, మద్రాసు ప్రభుత్వం ఇటీవల తయారుచేయించిన జనాభా లెక్కలనే ఆధారంగా తీసుకొనవలెనని శ్రీ మిశ్రాకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము" అని మద్రాసు శాసనసభ్యులు శ్రీ ఎం గంగప్ప, బళ్లారి ఫైర్డ్ ఎం దొడ్డ బసవప్పగారలొక సంయుక్తప్రకటన చేస్తున్నారు

ఈ ప్రకటనలో ఇలా వున్నది:

"మా వాదనను సమర్థించడానికి ఒక ఉదాహరణ వివరిస్తున్నాము. 1951 జనాభా లెక్కలలో బళ్ళారి తాలూకా మొత్తంమీద మాటికి 58 6 మంది కన్నడిగులున్నట్లు పేర్కొనబడింది కాని మద్రాసు ప్రభుత్వానికి చెందిన జనాభా లెక్కల శాఖ మాపరిశీలనలో ఇటీవల తయారు చేసిన లెక్కలలో అంకె 49 35 కు తగ్గింది శ్రీయుతుడు శ్రీ మిశ్రా విచారణకు సహాయపడే నిమిత్తం బళ్ళారి తాలూకాలోని వివిధ గ్రామాలలో ఏయే భాషలు మాట్లాడే వారు ఎంతమందివున్నదీ వివరించుతూ ఈ లెక్కలు ప్రత్యేకంగా తయారు చేయబడినవి ఈ విధంగా శ్రీమిశ్రాకు అందచేయబడిన ఈ లెక్కలవల్ల బళ్ళారి తాలూకాలో కన్నడిగేతరులే ఎక్కువ మందున్నట్లు స్పష్టమవుతున్నది కనుక అనేక భాషలవారున్న ఈ తాలూకా భవితవ్యం నిర్ణయించే సందర్భంలో మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంవారు ఇటీవల తయారు చేసిన లెక్కలనే ఆధారంగా తీసుకోవలసిందిగా శ్రీ మిశ్రాకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

ఆస్ట్రియా శాంతి సంధిపై రష్యాతో చర్చలు

మూడు అగ్రరాజ్యాలమధ్య ఏకీభావం: డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, మే 9 ఆస్ట్రియాశాంతి సంధినిగురించి రష్యాతో సంప్రదింపులకు దిగవలసియున్నదని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులమధ్య ఏకీభావం కుదిరివున్నట్లు జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు వ్యక్తపరచారు.

రష్యా మాటలతోగాక, చేతలతో తన శాంతికాముకత్వాన్ని ప్రదర్శించాలో వలసిన పట్టులలో యీ సంధి గూడా ఒకటి అని ఆయనఅన్నారు

గోల్డ్‌కోస్ట్‌లో వర్ణ, శ్వేత జాతులమధ్య సంఘర్షణ

"తలపన్ను" హెచ్చింపు ఫలితం

అక్రా (గోల్డ్‌కోస్టు) మే 9, పశ్చిమ ఆఫ్రికాలో పన్నుల భారాన్ని భరించలేక, కోపావేశ వివశత్వాన్ని పొందిన ఆఫ్రికన్‌లకు పోలీసులకు మధ్య సంఘర్షణలు జరిగిన ఫలితంగా దాదాపు 13 మంది చనిపోవడం జరిగింది ఈ సంఘర్షణలు అక్రాకు పశ్చిమంగా 134 మైళ్ల దూరంలోవున్న ఆల్మినా అనేచోట జరిగాయి

ఈతగాదాలో యిరు పక్షాలవారు కాల్పులకు దిగారు. మేజర్ ఎడ్గార్ బ్రూక్స్ అనే తెల్ల పోలీసు ఉద్యోగి ఒక ఆయుధ తూటా కాల్పులకు ఫలితంగా మరణించాడు పోలీసుల కాల్పులకు ఫలితంగా 8 మంది ఆఫ్రికన్‌లు చనిపోయినట్లు తెలుస్తున్నది వీరుగాక మరో యిద్దరు పోలీసులు గూడా ఈసంఘర్షణకు బలి అయిపోయారు

ఈప్రాంతంలో తెల్లవారుమనుష్యులమీద గూడా పన్ను వేస్తున్నారు అది వరకు మగ మనిషికి 4 షిల్లింగులు చొప్పున, ఆడమనిషికి 2 షిల్లింగులచొప్పున ఈపన్ను వుండేది ఇప్పుడు దాన్ని మగ మనిషికి 15 షిల్లింగుల చొప్పున, ఆడమనిషికి 7 షిల్లింగుల 6 పెన్నీల చొప్పున పెంచారు ఈ పన్నును ఈవిధంగా పెంచినందుకు ప్రజలు క్రోధోద్రిక్తులు కాగా వారిని బాష్పవాయు ప్రయోగంతో పోలీసులు చెల్లాచెదరు చేశారు.

కాందిశీకుల ఆస్తి పేచీ

కరాచీ, మే 9: కాందిశీకుల ఆస్తి పేచీ సందర్భంలో భారత పునరావాస మంత్రి అజిత్ ప్రసాద్ జైన్ బ్రాసిపట్లు చెప్పబడే లేఖ తమ కింకా అందలేదని పాకిస్తాన్ కాందిశీకులమంత్రి షుయిబ్ కురేషీ అన్నారు

తుంగభద్ర రిజర్వాయర్ జలాల వినియోగం

ఆయకట్టు అభివృద్ధికి ఏటేటా 2 కోట్లబుణాన్ని

హైద్రాబాద్ కేంద్రాన్ని అభ్యర్థించే సూచన

హైదరాబాదు, మే 9 తుంగభద్రా డాము నిర్మాణం పూర్తి దశకు రావడంతో ఆ రిజర్వాయరులోని నీటిని సంపూర్ణంగా ఉపయోగించుకొనే విషయం హైదరాబాదు ప్రభుత్వంవారు శ్రద్ధగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

హైదరాబాదు వైపున తుంగభద్ర కాలువ కింది ఆయకట్టును కొనసరచి మంచిదిగిన తీసుకురావడానికి కనీసం 22 కోట్ల రూపాయలైనా కావలసి వుంటుందనీ అధికారవర్గ ప్రతినిధి ఒకరు ఇవాళ పి. టి ఐ విలేకరితో చెప్పారు.

ఇప్పటి ఆర్థిక క్లిష్టపరిస్థితులలో ఇంత మొత్తం ఎలా పర్దుతారని అడిగగా బహుశా కేంద్ర ప్రభుత్వంవారు కేంద్రప్రభుత్వాన్ని ఏటా 2 కోట్ల చొప్పున పదిసంవత్సరాల బుణంకోరే అవకాశం వున్నదని ఆయన చెప్పారు.

ఈ కాలువ పూర్తిఅయితే తరువు కొనూనికి సరియయ్యే రాయచూరు జిల్లాలో వి 6 తాలూకాలయందు మొత్తం 416 గ్రామాలలో దాదాపు 4,50,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు సమకూరుతుంది. ఇందులో 2,00,000 ఎకరాలు తరిపారుకోనికీ, 30,000 ఎకరాల చెరువు పారుకోనికీ, మరుగు లక్షన్నర ఎకరాలు ప్రతి పారుకోనికీ వస్తాయని భావింపబడుతున్నది.

ఈ తుంగభద్ర కాలువప్రాంతంలో మలేరియా నివారణ పథకాలుకూడ ప్రవేశపెడతారు. అన్నిటికంటే ముఖ్యంగా ఈ ప్రాంతాభివృద్ధికి పనికచ్చే పరిస్థితి వ్యవసాయదారులను ఆకర్షించే సమస్య ప్రభుత్వం వారిని ఎదుర్కొంటున్న పెద్ద సమస్యగా తెలుస్తున్నది ప్రస్తుతానికి తుంగభద్ర ప్రాంతంలోని జనాభా సాంద్రత చదరపు మైలుకు 175 మాత్రమే.

ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి చేపడానికి దగ్గరలో వేడున్న గుల్బర్గా, నుహబూబ్‌నగరు జిల్లాలనుంచి వ్యవసాయదార్లను ఆకర్షించడానికి ప్రభుత్వంవారు ఉద్దేశిస్తున్నట్లు తెలుస్తున్నది కాని ఒక పేర, తగినంతమంది వ్యవసాయదార్లు ప్రకాశం పంజాబు, బెంగాలులనుంచి వచ్చిన కాందిశీకుటుంబాలను తెచ్చి పెట్టే విషయం ప్రభుత్వంవారు బహుశా ఆలోచించవచ్చు

వ్యవసాయదార్లకు పరపతి పదుపాయాలు, అప్పు పుట్టే మార్గాలు కల్పించడానికి ఆ ప్రాంతంలో రెండు భూమి తనఖాబ్యాంకులు కూడా పెట్టనున్నారు తొలిదశలో వ్యవసాయదార్లకుతగ్గ పనిముట్లు కూడ ఇవ్వనున్నారు

యంత్రపు పాసుబడిపద్ధతులు అవలంబించకపోతే, ఈ ప్రాంతమంతా అభివృద్ధి పరచడానికి అవసరంగా 1 లక్ష ఎడ్లజతలు కావలసివుంటుంది

పాకిస్తాన్ రూపాయి

డక్కా, మే 9: ద్రవ్యవ్యాపార వ్యవహారాలలో పాకిస్తాన్ రూపాయి విలువ తగ్గిపోయిందనీ, మారుపాకిస్తాన్ రూపాయలకు భారతదేశ రూపాయలు 90 మాత్రమే వస్తున్నాయనీ, మారకం శాసనప్రకారం రూ 144 8 0 రావలసి, కనుక పాకిస్తాన్ తన రూపాయి విలువను తగ్గించాలనీ సురవర్దీ పేర్కొన్నాడు ఒక సభలో అన్నారు.

శ్రీమిశ్రాకు మైసూరు ప్రభుత్వ విజ్ఞప్తి

అనవసరమని కృషికార్ లోక్ పార్టీ నాయకుని విమర్శ

బళ్ళారి, మే 9 ఈ తాలూకా భవితవ్య సమస్య గురించి మైసూరు సంస్థానప్రభుత్వం తన ప్రత్యేక

(3-వ పేజీ చూడుడు)

'ఈ సమయంలో మీరు కాశ్మీర్ రావడం యుక్తం కాదు'

— డా॥ ముఖర్జీకి అబ్దుల్లా సలహా

వగ్వాలా, మే 9 'ప్రస్తుతసమయమున మీరు జమ్ము, కాశ్మీరు రావడంయుక్తం కాదు మీరు రావడంవల్ల మెట్టిప్రయోజనమూ వుండదు' అని కాశ్మీరు ప్రధాని షేక్ అబ్దుల్లా తనకు తంతివార్తా లేఖనమూ ద్వారా తెలిపినట్లు జనసంఘాధ్యక్షుడు డా॥ ముఖర్జీ నేడు యిక్కడ ఉన్నప్పుడు వెల్లడించారు

పర్మిట్ లేకుండా కాశ్మీరులోనికి ప్రవేశించే తూరవంతర్జాతీయుల్ని అయన మన రుద్ధాటించారు.

భీమవరం ఉపఎన్నిక

గ్రామాలలో చురుకుగా పోలింగు

భీమవరం, మే 10 భీమవరం నియోజకవర్గంనుంచి మద్రాసు శాసనసభకు ఉప ఎన్నిక ఈవేళ ప్రారంభమైంది, ఈ పట్టణంలో చాలా వోటింగుకేంద్రాలలో వోటింగు ఆలస్యంగా ప్రారంభమయింది. చాలా మందకొడిగా వోట్లు పడుతున్నవి, అయితే గ్రామాలలో మాత్రం పోలింగు చాలా చురుగ్గా జరుగుతున్నది

త్రిముఖపోటీలు పార్టీ సంబంధాలు గాక పెద్ద మెజారిటీతో ఈ ఉప ఎన్నికలలో గెలుపొందడం తథ్యమని భావించ బడుతున్నది

భీమవరంలో ఈవేళ ఎండ చాలా తీవ్రంగా వున్నది. పడగాల్పులు వీస్తున్నవి. (స్వ. వి.)

భూపత్‌కు తిరిగి జైలు

కరాచీ, మే 9 సుక్కూరు జైలు నుంచి ఇటీవల విడుదలచేయబడిన సూరాత్ కిరీ భూపట్ మళ్ళీ అరెస్టుచేసి జైలులో పెట్టినట్లు కార్తులు తెల్పాయి.

రెండేళ్లలో యూరప్ ఆర్థిక సహాయానికి స్వస్తి

సైనికసహాయం మాత్రమే సాగుతుందని హెరాల్డ్ స్టాసెన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, మే 10: రెండు సంవత్సరాల్లోపుగా విదేశాలకు ఆర్థిక సహాయమును అపుచేయ అమెరికా సంకల్పిస్తున్నది కాని పోయిటు యూనియనునుండి ఉపద్రవంవున్నంతవరకు సైనికసహాయం యథాపూర్వంగా జరుగుతుంది' అని అమెరికన్ పరస్పర భద్రతాపథకం డైరెక్టరు హెరాల్డ్, స్టాసెన్ నేడు ఇక్కడ ప్రకటించాడు.

మధ్యప్రాచ్యములోను, కత్తిరిపరప్రాంతాలలోను 20 నోజులు పర్యటించడానికి అమెరికన్ విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్‌తో బయలుదేరుతూ స్టాసెన్ రేడియోలో ఇలా చెప్పారు "రెండు సంవత్సరాల్లో పరోపియన్ దేశాలన్ని ఆర్థికంగా స్వయంపోషక మవుతాయి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ గతవారం కాంగ్రెసుకు సూచించిన 5800 డాలర్ల అదనంగా 2,068 మిలియన్ పౌండ్ల విదేశీయ సహాయకార్యక్రమము నమ్మదగిం చి ఐరోపాకు 100 కి 58 వంతులు లభిస్తుంది అనగా 100 కి 30 వంతుల సహాయం తిన్నగుంది. ఆసియాకు, దూరప్రాచ్యానికి ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ యొక్క ప్రాముఖ్యం యిచ్చినప్పటి ఐరోపా ప్రాముఖ్యం తగ్గలేదు అమెరికా భద్రతకోసం ప్రపంచ పరిస్థితులను మరల వివరించాల్సి వుండడంవల్ల యిలా చేశాము ఐరోపాదేశాలకు ఆర్థిక పొదుపరం కలుగకపోతే అవి రక్షణభారంలో పాల్గొనవు

గలవు 1954 సంవత్సరంలో అమెరికా ప్రత్యక్ష సహాయంపొందని దేశాలు వుంటాయి" ఈ దేశాలేవో స్టాసెన్ పేర్కొనలేదు "

లండన్‌లో ప్రధాని నెహ్రూ కార్యక్రమం

లండన్, మే 9. ఎలిజబెత్ రాణి పట్టాభిషేకోత్సవానికిగాను ఈ 29-వ విమానంలో లండన్‌వస్తున్న భారత ప్రధాని నెహ్రూ జూన్ 16 శనివారం ఇక్కడ వుంటారు. తరువాత లూసెరన్ (స్విట్జర్లాండు) వెళ్ళి అక్కడి పర్యటనోద్దేశములోని భారత రాయబారుల పథ జరుపుతారు బ్రిటన్‌లోని భారత హైకమిషనరు శ్రీ బి. కె. నేరు అమెరికాయందలి భారత రాయబారి శ్రీ జి ఎల్. మెహతా మున్నవారు ఈ పథిలో పాల్గొంటారు

శ్రీమతి యిందిరాగాంధి తన తండ్రితో పాటు కాలు పెట్టడం ఉత్సవాల్లో పాల్గొంటుంది కాగా శ్రీ మతి పూర్వము ఆమె స్విట్జర్లాండు వెళ్ళి వస్తుంది

పట్టాభిషేకానికిగాను భారతదేశము నుంచి సైనికపటాలం రావడంలేదు యితర కామన్ వెల్త్ హైకమిషనరులు వలె పండిత నెహ్రూ వెస్టుమినిస్టర్ ఆబీలో కనకాను పుచ్చుకొని నడవరు

జూన్ 8-వ కామన్ వెల్త్ ప్రధానుల పథ ప్రారంభమై కొన్నాళ్ళు జరుగుతుంది. పాకిస్తాన్ ప్రధాని, సింహళ ప్రధాని పండిత నెహ్రూ సమకలుసుకొని మాట్లాడవచ్చు ఇలా కలుసుకొనే పుణ్యక్షేత్రాన్ని వారు యిదివరకే ప్రకటించారు

లండనులో వుండే 19 రోజులలో నెహ్రూగారు సైనిక, నౌకాదళ విద్యాసాలను తిలకిస్తారు బ్రిటన్‌లో భారతీయులకు విందులజరుగుతుంది. ఈ విందును బ్రిటిష్ హైకమిషనరు యేర్పాటుచేస్తున్నారు కాలుగురు వేల మందికి ఆహ్వానాలు వెళ్ళాయి

కలకత్తాలో ప్రచండమైన గాలివాన

6 గురికి గాయాలు

కలకత్తా, మే 9 కలకత్తా నగరము నేడు అతి ప్రచండమైన గాలివాన తాకిడికి గురి అయింది. గంటకు 86 మైళ్ల వేగంతో గాలి వీచింది దుండం విమానాశ్రయంలో దిగాల్సిన విమానాలు విమానాశ్రయంపై అరగంట విహరించి తరువాత దిగాయి.

విమానాశ్రయ సిబ్బందియొక్క కప్పులు, తెరణాగతులు గుడివెలకప్పులు కొట్టుకొనిపోయినవి. విమానాశ్రయ సమీపమున ఒక భవనం కూలడంవల్ల ముగ్గురు గాయపడ్డారు ఒక గాజు ఫ్యాక్టరీ కప్పులుకూలడంవల్ల యింకా యిద్దరు గాయపడ్డారు. నగరపరిసరాల్లో చాలా చెట్లు పడిపోయినవి. ఒకనికి గాయాలు తగిలాయి. కొన్ని ప్రాంతాల్లో ట్రాములు, బస్సులు కొంతకాలం ఆగిపోయినవి. బి. ఓ. యి. సి. విమాన పతనం విషయమై విచారిస్తున్న కమిటీ సభ్యుల సదాలాలు కొట్టుకుపోయినవి వారికి కొత్త సదాలాలు పంపుతున్నారు

అబలసుధ

స్త్రీల సమస్తవ్యాధులకు వజ్రాయుధం

స్త్రీల సమస్తవ్యాధులకు చాల ప్రశస్తమైనది. ఆడవారి బహిష్టు ఋతుక్రమము సాగునా జారీకాకపోవుట, శేత మిశ్రుటముగా స్రవించుట, ఋతుశూల, యోనిశూల, ఒడలుకొప్పులు, నడుముకొప్పులు, తలనొప్పులు, నుంచెడడ, కాళ్లులాగుట, వెన్నుపూసలో నొప్పి, మన స్తిమితము లేకుండుట, నిద్రపట్టకుండుట, జ్వరము వచ్చినట్లుండుట, పైత్యవికారములు, శరీరము కృశించుట, అరుచి, బలహీనత, మలబద్ధకము, హిస్టీరియా మొదలగు సమస్తవ్యాధులకు ప్రశస్తమైనది. వంధ్యా స్త్రీలు తప్పక వాడతారనడుతారు. వీపా 1-8 రు. 8/- పోస్టేజి 1-0-0. ఇండియన్ మెడిసన్ హౌస్ (36), లక్ష్మీటాకీస్ రోడ్డు. విజయవాడ—3.

డా॥ రాధాకృష్ణ

మద్రాసు, మే 10. భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణగారు ఇవాళ విమానంలో ఢిల్లీ వెళ్ళారు మంత్రి పట్టాభి రామారావుగారు నిన్నను వారిని చూచి మాట్లాడారు.

కవిరాజ్‌గారికి ఆంధ్రదేశ స్వాగతం

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన "నవరత్నకల్ప" కవి పెట్టినవారు, ఢిల్లీ, నాగపూరు, మద్రాసు, సికింద్రాబాదు, కోయంబత్తూరు మదురై, తిరుచినాపల్లి కలకత్తా ప్రతినెల విచ్చేయువారు. ఇవుడు

బెజవాడ వచ్చుచున్నారు

ఆంధ్రకు ప్రముఖ వర్తకులైన బెజవాడలో పురజనులచిరకాల వాంఛ గమనించి ప్రతి నెల 10 మంది 12 వరకు మకాం చేయగలరు కార్యక్రమంమారుగా చెందకుండు ఖరైన వీరు విమానములో వెళ్లుచుందురు వీరితో ఉ 8 నుండి మ॥ 12.30 వరకు సాయంత్రం 4 నుండి రాత్రి 7 వరకు

"వెల్‌కమ్ హోటల్,
సుమతి బిల్డింగ్స్
గాంధీనగర్, విజయవాడ 2.
ఫోన్: 286, వద్ద సంప్రదింపవచ్చును.

"నవరత్నకల్ప" వాడండి

దిగువ జబ్బులకు నికరమైన చికిత్స

గుండె జబ్బులు	ఉన్మాదము
వెరముల బలహీనత	అతి మూత్రము
జీర్ణ సంబంధ వ్యాధులు	మూర్ఛ(ఉబ్బసం
రక్త విషములకు	మోనోవ్యాధి &

ఆరోగ్యము చేకూర్చుటలో అదర్శమైన ఔషధం వేలాదిటపిటికి పాటిలేదు మహాముల వారి అభ్రసులకు, ఉచిత లిట రేచరుకు ప్రాయండి.

Manager
NAVRATNA KALPA
PHARMACY
Jullundur City. (India)
Grams. Navratna Phone' 410'

ప్రకటన

శ్రీ వై. యస్., ప్రకాశరావు, విజయవాడ, ఆంధ్రదేశమునకు మా చీఫ్ రిటేలరుగా యిప్పుడు లేరు వారితో మా ఏజెన్సీ రద్దుపర్చుకొనియున్నాము శాశ్వత, ఇది మొదలు వారితో యే వ్యక్తిగాని ఖరీదుగా రొట్టి వ్యవహారములు జరిపినను, వారి స్వంత జవాబుదారీ వారు చేయవలసినదే గాని, మా పూటి బాధ్యతయు లేదని యిందు వలన తెలుపుచున్నాము.

మరియు మా ప్రొడక్టులకు ప్రతి విధిగా పని చేయుదలచు వ్యక్తులు గాని, ఖరీదులు గాని, నేరుగా మాతో సంప్రదింప కోరడమైయున్నది.

సాకామాస్ కాఫీ వర్క్స్
బందీశ్వరాలయము, బెంగుళూరు-4

నోటీసు

కర్నూలు జిల్లా పందికొట్కూరు తాలూకా పందికొట్కూరు గ్రామములో పూపూరు దీవన్న కుమారు దేవుచిన్న శంకరప్పకు తెలియచేయడం యేమనగా కర్నూలు డిస్ట్రిక్టు ముఖ్యపట్టణం కోర్టులో ఒరిజినల్ సూటు 1945 యొక్క నెంబరు 358 ఐ ఏ నెంబరు 572/46 రాజీనామా ప్రకారము తెలుపుకున్నాను 1-వ అయిటెమను స్టేట్‌మెంటు ఎ బాలెన్సు గ్రామ శెట్టి రు 1,500/-లకు కొనుటకు సిద్ధముగా నున్నాడు నీకు కావలయునో లేదో యీ నోటీసు చేయబడిన 10 రోజులలో తెలుపవలెను. లేనిచో యితరులకు అమ్మెదను. ఇట్లు,

బాడిగె అబ్దుల్ ఖయూం,
6-5-1953. పందికొట్కూరు

Strength!

ASSETS EXCEED
Rs. 3,60,000,00
CLAIMS PAID
Rs. 2,25,000,00

ASIAN
ASSURANCE CO., LTD
ESTD 1910
Head office Asian Building,
Ballard Estate, Bombay 1.
Branches in South India:- Alleppey
Bangalore Hyderabad (Dn). Madras,
Mangalore Madura Vijayavada
GENERAL MANAGER
P U PATEL. B A, B COM (LOND)

జమ్మూకు వెళ్ళ డా॥ ముఖర్జీ సంకల్పం

అంబాలా, మే 8 ఇనుపతెర వెనక పరిస్థితులు యెలా వున్నదో స్వయంగా తెలుసుకోడానికి మే 11 వ నేను జమ్మూవెళ్ళ దలుస్తున్నాను అని జన సంఘ నాయకుడయిన డా॥ శ్యాము ప్రసాద్ ముఖర్జీ నేడు యిక్కడ ప్రకటించారు.

'జమ్మూలో ప్రవేశించడానికి నేను పర్మిట్‌కై దరఖాస్తు పెటను జమ్మూలో ప్రవేశించడానికి ఏ చట్టము వలనుంచి పర్మిట్ అవసరమో నాకు తెలియదు నేను జమ్మూ వెళి సంగతి కాశ్మీరు ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాకు తెలిపాను' అని డా॥ ముఖర్జీ స్థానిక ఆర్య సమాజంలో॥ జరిగిన సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయాలి

రాజాజీ పరిపాలనలో ఆంధ్రులకు జరిగిన, జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ యిప్పటికైనా ఆంధ్రమంత్రులు మేల్కొని తమ పదవులకు రాజీనామా యివ్వాలని ఖర్గపురంనుంచి ఆంధ్రరాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ రాంపర్తి ఆత్మారాంగారు ఒక ప్రకటన గావిస్తున్నారు.

రేడియో

మంగళవారం మే 12 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వరె 2-10 హిందీ పాఠము 4 వాద్య సంగీతము మెహబాయ్

సా॥ 5 బి. కవకదుర్గ 5-50 కంబం పాటి లక్ష్మీనారాయణ శాస్త్రి వయొలిన్ 6-10 పాటిక ప్రకటనలు వాతావరణం 6-15 సంగీతశిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 గీతమంజరి (రి) 7-45 వాద్యబృందము 8 బి బి కవకదుర్గ (గాత్రం) 8-30 కంబంపాటి లక్ష్మీనారాయణ శాస్త్రి వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 పూర్వాయుర్వేదాలు రిటైర్డు డాక్టర్ ప్రసంగం.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 వ్యాకరణం 7-15 తిరుప్పావై వార్తలు 7-30 కె. ఎం. గోవిందరాజపిళ్లై 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 జయలక్ష్మి జగన్నాథన్ 1 మహిళామండలి, 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి (రి) 2 తిరుప్పావై వా॥ 2-10 హిందీపాఠము 2-30 అరుణాచలకవి రామనాటం : కిరణాగతి, 4 మద్రాస్ (బి) వరె, 4-30 పాశ్చాత్య సంగీతం (రి),

సా॥ 5-30 టి. ఆర్. రత్నవేలు మొదలియార్ : వయొలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-15 మధుర యస్ వైద్యనాథన్, 7 శిరియమ్మన్ తంపిళ్ళకులు 7-15 తిరుప్పావై వార్తలు 7-30 పట్టం తెరియామయిల్ కుట్రం, 7-45 తంజావూర్ లక్ష్మీనారాయణ్ భాగవతార్, 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీపాఠము, 9-30 మద్రాసు (బి) వరె 10 వాద్య సంగీతం (రి)

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా. 7-15 ఉదయరాగము (రి) 7-30 మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మద్రాసు (ఎ) వరె 1 గానమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 పొరంగి నిలయ విద్యార్థులు 2-10 హిందీపాఠము 2-30 మద్రాసు (ఎ) వరె 4 రాజలక్ష్మి నరసింహన్ 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5-30 మదరాసు (ఎ) వరె 6-15 పాయంసంగీతం 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7-30 దృష్టిలో మార్పు 7 45 సుదర్శనం, గీతాలు (ఎ) వరె 9-15 పేళావరం (పాటిక) 9-30 ఎ రామమూర్తి (గాత్రం), 10 మద్రాసు (ఎ) వరె

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 యస్ భీమసేనరావు (గాత్రం) 7-40 మీరాజహార్దన్. వీణ 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 బి. కమలాకర్ గీత్ 8-45 క్వర్బిన్ హుస్సేన్ : ఖయాల్ అహ్మద్ 9 మహమ్మద్ యిస్మాయిల్ ఖాన్

మ॥ 12-30 తుమ్రీ గీత్ (రి) 12-50 మరాఠీలో వా॥ 1 భాజ్ సంగీత్ 1-10 ఎమ్ ఎస్ రామారావు (రి) 1-25 వైజయంతిమాల (రి) 1-35 రాగసుధ (రి) 1-50 తెలుగున వార్తలు.

సా॥ 5-30 మరాఠీలో కార్యక్రమం 6 మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ ఘజల్ 6-10 పాటిక ప్రకటనలు 6-15 ప్రోతల ఉత్తరాలు 6-20 క్వర్బిన్ హుస్సేన్ ఖయాల్ పూర్వి 6-35 బి. కమలాకర్ గీత్ 6-45 గ్రామసీమ గీతావళి టి. వి రాఘవాచారి 7 తెలుగున వా॥ 7-15, గ్రామసీమ క్షేమతిప్పు రచన అబ్బరాజు శర్మ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 తంబవర్ప ప్రణాళిక (ఆంగ్ల ప్రసంగం) 8-30 అక్కీ పసంద్ (రి) 9 ఆంగ్లమున వా॥ 9 15 టి జి. పద్మనాభన్.

రాష్ట్రంలో అపరాల పంట

మినప పంట ఆఖరి అంచనా

న్యూఢిల్లీ, మే 9 1952 డిసెంబరు 25 వ తేదీనాటికి రాష్ట్రం మొత్తం మీద మినప పంటకింద ఉన్న భూమి మేర 268, 800 ఎకరాలు క్రితం సంవత్సరపు భూమి మేర 281,000 ఎకరాలు. దీనినిబట్టి ఈ సంవత్సరంలో ఈ పంటకింద ఉన్న భూమి విస్తీర్ణం 100 కి 2 6 ఎకరాలభూమి హెచ్చినట్టు తెలుస్తుంది

ఈ పంట ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, దక్షిణ ఆర్కాటు, తిరుచిరపల్లి, తంజావూరు, మధురై, తిరునల్వేలి, మలబారు, దక్షిణ కన్నడ జిల్లాల్లో పండుతుంది శ్రీకాకుళం, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, తిరుచిరపల్లి, మధురై, తిరునల్వేలిజిల్లాల్లో ఈ పంటభూమి విస్తీర్ణం హెచ్చింది బళ్లారి, దక్షిణ ఆర్కాటు, మలబారు, దక్షిణ కన్నడ జిల్లాల్లో మార్పులేదు మిగతా జిల్లాల్లో తగ్గింది.

తూర్పుగోదావరి, కృష్ణ, గోదావరి, కర్నూలు, బళ్లారి, అనంతపురం, కడప, నెల్లూరు, ఉత్తర ఆర్కాటు, సేలం, తిరుచిరపల్లి, తంజావూరు, రామనాథపురం, తిరునల్వేలిజిల్లాల్లో తగినంతవానలు, లేకపైరు దెబ్బ తిన్నది మొత్తం 83,600 టన్నులు పండుతుందని అంచనా క్రితం సంవత్సరపు 84,100 టన్నుల అంచనాతో పోలిస్తే, పంట 100 కి 4 4 పాళ్లు తగ్గుతుంది. క్రితం అయిదేళ్ల సగటు పాలుపరి అంచనా (83,500 ఎ) తో పోలిస్తే, 100 కి 2 7 పాళ్లు తగ్గుతుంది. 1953 జనవరి 8 వ తేదీన పెదనలు మణుగుధర విశాఖపట్నంలో రూ. 20.9-0. విజయవాడలో రూ 19-1-0.

శెనగపంట మొదటి అంచనా

1952 డిసెంబర్ 25 వ తేదీకి శెనగపంటకింద నున్న పంట మేర 67,500 ఎ. క్రితం సంవత్సరపు ఇదే సమయపు అంచనా (78,800 ఎ) తో పోలిస్తే, పంటమేర 100 కి 8 5 ఎకరాలు తగ్గింది 1950-51 తో అంతిమైన అయిదేళ్ల సగటు పాలుపరి అంచనాతో పోలిస్తే, 100 కి 9 4 పాళ్లు తగ్గింది ఈ తగ్గుదలకు వానలు పరిపడలేకపోవటం ఎక్కువగా కారణం

బెంగళ్పట్టు, దక్షిణ ఆర్కాటు, తంజావూరు, మలబారు, దక్షిణ కన్నడ, నీలగిరిజిల్లాల్లో ఈ పైరు వేయరు బళ్లారి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో పంటమేర హెచ్చింది శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉత్తర ఆర్కాటు, సేలం, రామనాథపురం, తిరునల్వేలిజిల్లాల్లో హెచ్చుతగ్గులు లేవు మిగతా జిల్లాల్లో తగ్గింది

పడమట గోదావరి, కృష్ణ, అనంతపురంజిల్లాల్లో తగినంత వానలులేక పైరు దెబ్బ తిన్నది. మిగతా ప్రాంతాల్లో బాగానే ఉన్నది. తూర్పుగోదావరి, గుంటూరు, దక్షిణ ఆర్కాటు, సేలం, తిరునల్వేలిజిల్లాల్లో రాలుబడి మూలుగానే ఉండవచ్చు మిగతా ప్రాంతాల్లో తగ్గవచ్చు

1953 జనవరి 8 వ తేదీన మణుగుధర విజయవాడలో రూ 23-1-0

ఉలవపంట-ఆఖరి అంచనా

1952 డిసెంబరు 25 వ తేదీనాటికి రాష్ట్రంలో ఉలవలపంటకేసిన భూమి విస్తీర్ణం 1,340,500 ఎకరాలు. క్రితం సంవత్సరం ఈ పంటభూమి విస్తీర్ణం 1,346,400 ఎకరాలు పుష్కలంగా వర్షాలు కురవకపోవడమే ఈ తగ్గుదలకు కారణం

విశాఖపట్నం, తూర్పుగోదావరి, నెల్లూరు, బెంగళ్పట్టు, దక్షిణఆర్కాటు, సేలం, కోయంబత్తూరు, తిరుచిరపల్లి, తంజావూరు, రామనాథపురం, తిరునల్వేలి, మలబారు, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఈ పంటభూమి హెచ్చింది మధురజిల్లాలో తూర్పులేదు మిగతా జిల్లాల్లో పంటభూమి తగ్గింది.

పల్లెల్లో కూలీ సూచీ సంఖ్యలు

మద్రాసు, మే 8 1952 అక్టోబర్ 30 వ తేదీతో అంతమైన మూడోత్రైమాసంలో మద్రాసు రాష్ట్రంలో గ్రామాల్లో వ్యవసాయ గ్రామికులకు, ఇతరులకు ఇవ్వబడిన వేతనాల సూచీ సంఖ్యలు దిగువన ప్రకటింపబడినవి 1950 వ ఏప్రిల్ 15 తో అంతమైన మూడోత్రైమాసానికి 100 కి ఆధారంగా తీసుకొని ఆర్థిక సలహాదారుడి సంఖ్యలను లెక్కించాడు.

దున్నువారు- పురుషులు- 118 9 (-3 6) పాయింట్లు, విత్తులు నాటేవారు, ఊడ్చేవారు- 108 5 (+1 3), స్త్రీలు- 117 7 (+2 8), పిల్లలు- 91 8 (-0 8), కలుపు తీతివారు-పురుషులు- 100 5 (-2 5), స్త్రీలు- 100 7 (-1 4), పిల్లలు- 76 4 (-6 2) కోత, కుప్ప మూర్పిళ్ళ పనివారు-పురుషులు- 106 9 (+2 8), స్త్రీలు- 104 2 (-1 1), పిలలు- 80 4 (-2 8), గొడ్లకాపరులు-పురుషులు- 121 7(+0 6) స్త్రీలు- 116 5 (+8 9), పిల్లలు- 87 9 (5 6), ఇతర వ్యవసాయ కూలీలు- పురుషులు- 105 8 (-3 8), స్త్రీలు- 11 6 (+0 7), పిలలు- 96 0 హెచ్చుతగ్గులు లేవు వడ్రంగులు-106 8 (-0 8), కమ్మరివారు-104 8 (+3 0), తోలుపనివారు- 124 7 (+0 4)

బ్రాకెట్లలోని అంకెలు హెచ్చుతగ్గులను సూచించును

జమీనులకు అడ్వాన్సు నష్ట పరిహారం

1950 సెప్టెంబరు 7 వ తేదీన స్వాధీనం చేసుకోబడిన కొన్ని ఎస్టేట్లకు అడ్వాన్సు నష్ట పరిహారంగా ప్రభుత్వం తిరుపత సెటెల్మెంట్ డైరెక్టరు విజయనగరం ఎస్టేట్ల-రద్దు ట్రిబ్యునలు అధ్యక్షునివద్ద కొన్ని మొత్తాలను జమకట్టాడు ఈ ఎస్టేట్ల పేర్లూ జమకట్టిన మొత్తాలు వగైరా సమాచారం 1958 ఏప్రిల్ 15 వ తేదీ పోర్టు సెయింటు జార్జి గెజెటు 2 వ భాగంలోని 468 వ పేజీలో ప్రకటించబడినది

చెంగల్పట్టు జిల్లాలో స్వాధీనం చేసుకోబడిన కొన్ని ఎస్టేట్లకు 1361 వ ఫసలీకి మధ్య చెల్లించవలసిన మొత్తాలుగా ప్రభుత్వం తిరుపత సెటెల్మెంట్ల డైరెక్టరు చిత్తూరు ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునల అధ్యక్షునివద్ద కొన్ని మొత్తాలను జమ కట్టాడు. ఈ ఎస్టేట్ల పేరూ, జమకట్టిన మొత్తాలూ, వ్యవహారం జరిగిన తేదీ వగైరా సమాచారం 1958 ఏప్రిల్ 8 వ తేదీ పోర్టు సెయింటు జార్జి గెజెటు 2 వ భాగంలోని 443-445 పేజీలలో ప్రకటించబడినది.

జమీనులకు నష్టపరిహారం

1950 సెప్టెంబరు 7 వ తేదీన స్వాధీనం చేసుకోబడిన కొన్ని అండుదు మన్యూరు (మెం పా) ఎస్టేట్లకు 1360 ఫసలీకి మధ్య చెల్లించవలసిన కొన్ని మొత్తాలను ప్రభుత్వం తిరుపత సెటెల్మెంట్ డైరెక్టరు చిత్తూరు ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునలు అధ్యక్షునివద్ద జమ కట్టాడు ఈ ఎస్టేట్ల పేర్లూ, జమకట్టిన మొత్తాలూ, వ్యవహారం జరిగిన తేదీ వగైరా సమాచారం 1958 ఏప్రిల్ 29 వ తేదీ పోర్టు సెయింటు జార్జిగెజెటు (2 వ భాగం) 547, 548 పేజీలలో ప్రకటించబడింది

జీవనవ్యయ సూచీ సంఖ్య

ఏప్రిల్ 4 వ తేదీతో అంతమైన వారంలో మద్రాసు నగరంలోని కార్మికవర్గాల జీవనవ్యయ సూచీసంఖ్య 352. క్రితం వారంకంటె 1 పాయింటు తగ్గింది కూరగాయలు, నెల్లులి, వంట చెఱకు-వీటి ధరలు తగ్గడమే ఇందుకు కారణం.

స్టేటు శిబిర ప్రారంభోత్సవం

ఏలూరు, మే 6: పశ్చిమ గోదావరి జిల్లా 'భారత్ స్టేట్స్ అండ్ గైడ్సు' అపోసియేషన్ వారి యాజమాన్యాన, శ్రీ జోశ్యుల వెంకటరావుగారి నాయకత్వమున స్టేటుదళ నాయకుల శిక్షణ తరగతులు, యీ నెల 8 వ తేదీనుండి శ్రీమతి కొండపార్వతీదేవి థియసాఫికల్ హైస్కూలు భవనంలో ప్రారంభింపబడినవి. జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు శిబిరప్రారంభోత్సవం చేశారు

సభా ప్రారంభంలో జిల్లా అపోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి ఎస్ ఎన్ శర్మగారు సభ్యులను పరిచయం చేశారు జిల్లా అపోసియేషన్ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణగారు సభకు ఉద్యమ ప్రాముఖ్యతను గురించి, పౌరుల కర్తవ్యాలను గురించి వివరించారు. శ్రీ వీరభద్రరావుగారు, ఈర్ష్యాద్వేషాలతో నిండియున్న రాజకీయాలకన్నా, స్నేహభావమే ప్రధానంగా కలిగి ఏ విధమైన విభేదములు, విభేదాలు లేని స్టేటు ఉద్యమంకంటే దాని ద్వారా మే భారతదేశ పుణ్యభిక్షుడికి యెక్కువ అవకాశాలు గలవని అన్నారు

శ్రీ పి లక్ష్మీనారాయణరావు గారి వందన సమర్పణతో సభ ముగిసింది

(స్వ వి.)

రాష్ట్రం మొత్తంమీద ఈ సంవత్సరం పండిన ఉలవపంట 94,100 టన్నులు క్రితం సంవత్సరపు సగటు పంట 87,500 టన్నులు దీనినిబట్టి క్రితం సంవత్సరంకంటె ఈ సంవత్సరం పంట రాలుబడి 100 కి 7 5 పాళ్ళు హెచ్చింది.

చిత్తూరు జిల్లాలో క్షామం

ప్రభుత్వ విధానంపై శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

చిత్తూరు, మే 8 ఈ జిల్లాలో క్షామ నివారణకు గాను ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని విమర్శిస్తూ శాసన సభ్యులు, కృషికర్ పార్టీ శాసన సభ్య నాయకులు, శ్రీ తిమ్మారెడ్డిగారు యిలా ప్రకటిస్తున్నారు

"చిత్తూరుజిల్లాలో క్షామంతగ్గిందనీ, ధరలు తగ్గుముఖం పట్టినవనీ, చాలినన్ని తిండిగింజలున్నవనీ ప్రభుత్వం ప్రకటనలు చేయడం వింతగా వున్నది యథార్థ పరిస్థితులను మంత్రులు పామిన్ కమిషనర్లు గమనించకపోవడం ఆందోళన కలిగిస్తున్నది జిల్లాను 'ఎ బి సి' అను మూడు భాగాలుగా విభజించిన విధానం వివరాలు తెలియుటలేదు

చిత్తూరు తాలూకాలో క్షామం బరుసగా రావడం యిది ఆరవ సంవత్సరం. పలమనేరు, మదనపల్లె, వాయల్పాడు, చంద్రగిరి, పుంగనూరు, తాలూకాలలో 3, 4, సంలు కొనసాగున్నది. డిసెంబరు, జనవరిలలో కురిసిన వర్షాల వలన విత్తనాలకు విఘ్నం కలిగింది

పండిట్ నెహ్రూ పాలుఘూతిని చిత్తూరుజిల్లా ప్రత్యేకంగా పొందింది తాగునీరులేదు, ఒక్క గింజధాన్యం లేదు పైగా కొనేవుకు ప్రజల్లో తగ్గిపోయింది. పార్లమెంటులో ఆంధ్ర ప్రతినిధులు, ప్రభుత్వాన్ని యీ విషయమై ఒత్తిడి చేస్తున్నారు

ఈ పరిస్థితిలో శిస్తువసూళ్లు, బాకీల వసూళ్లు, మున్సుసూటికి ప్రభుత్వం పూనుకున్నది. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం యిలా చేయరాదు

కనుక జిల్లాలో రైతాంగ, జమీందారీ ప్రాంతాలన్నిటిలో శిస్తువసూళ్లు వాయిదా వేయవలసిందిగా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము కరువు పనులుకూడ ప్రారంభించాలి"

వాల్మీకిరామాయణ పఠనం

గుంటూరు, మే 8. శ్రీ పాలపర్తి రామమూర్తిగారి గృహంలో 3 వ తేదీన ఆంధ్రసంస్కృతి సమావేశం జరిగినది శ్రీ సూర్యనారాయణావధానులు గారి వేదప్రవచనంతో కార్యక్రమం ప్రారంభమైనది ప్రార్థనానంతరం శ్రీ వారణాసి రామమూర్తిగారి సభికులకు స్వాగతమిచ్చారు. పిదప వల్లూరి ప్రజ్ఞాచార్యులుగారు వాల్మీకి రామాయణంలోని కొన్ని శ్లోకాలు చదివి అర్థం వివరించారు. అనంతరం శ్రీ పేరి సుబ్బారావు సంస్కృతంలో సంభాషణలు జరిపారు పిదప, భావనుహాకవి రచించిన, 'పాండవరాయబారము'లో ఒకఅంకం ప్రదర్శించారు.

ఏలూరు హిందీ నికేతన వార్షికోత్సవం

ఏలూరు, మే 6: హిందీ నికేతన తృతీయ వార్షికోత్సవం శ్రీ కీర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతన జరిగినది శ్రీమాబ్బూరు రంగయ్యగారు పతాకావిష్కరణ జరిపారు. శ్రీ వారణాసి రామమూర్తిగారు సభను ప్రారంభిస్తూ సంస్కృతభాషద్వారా ఆదికంకరులు, వల్లభాచార్యులు, తమ రచనలను యావద్భారతానికి ఎలా అందించారో అదే విధంగా జాతీయభాష హిందీ ద్వారా ఆంధ్ర సంస్కృతిని, చరిత్రను ప్రచారంచేయాలని అన్నారు పిదప శ్రీ హిందీ జానాయణ రావు, కొత్తపల్లి వెంకటకృష్ణశర్మ, బ్రహ్మయ్యగార్లు ప్రసంగించారు. పిదప బహుమతుల పంపకం జరిగింది.

రాజకీయబాధితుల భూముల సమస్య

గుంటూరు, మే 6: రాజకీయ బాధితులకు ప్రభుత్వం ఇకముందుభూములు ఇవ్వకపోవచ్చునుగాని, లోగడభూములను ఇస్తూ చేసిన ఉత్తరువులను రద్దు చేయడంవల్ల విపత్కరపరిస్థితు లేర్పడగలవని హెచ్చరిస్తూ గుంటూరు జిల్లా రాజకీయబాధితుల సంఘం ఉపాధ్యక్షులు, రాష్ట్రసంఘం కార్యాచరణ సంఘసభ్యులు అయిన శిపాషీ సోమయాజులుగారొక ప్రకటన చేస్తున్నారు.

సభలు - సమావేశాలు

ఆంధ్రరాష్ట్ర కిసాన్ సమ్మేళనం తాలూకు కార్యవర్గ సమావేశం ఈ నెల 17 వ తేదీ పగలు 2 గంటలకు కృష్ణా జిల్లా కృషికర్ పార్టీ కార్యాలయం (విజయవాడ) లో జరుగుతుందని గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ప్రకటిస్తున్నారు

ఉత్తర భారతీయ సంఘం కార్యవర్గం 4 వ తేదీ సమావేశమై సంఘ కొత్త నియమావళిని ఆమోదించారు ఈసంఘమును 1938 లో శ్రీ సుభాస్ చంద్రబోస్ స్థాపించారు ఈ క్రింది వారిని కార్యనిర్వాహకులుగ ఎన్నుకున్నారు శ్రీ రామనాథ్ గోయంకా అధ్యక్షుడు, శ్రీ మోహన్‌లాల్ మెహతా, శ్రీ మోహన్‌మల్ భోర్డియా, శ్రీ నారాయణ్ సింగ్ బలరాం (ఉపాధ్యక్షులు) శ్రీ బి యం మెహంతా (జనరల్ కార్యదర్శి) శ్రీ భానూప్రసాద్, శ్రీ రతిలాల్ దహీమా (జాయంటు కార్యదర్శులు) శ్రీ కృష్ణఠుకార్ (ట్రజరర్)

పాలాం సమీపంలో విమాన ప్రమాదం

కారణాల విచారణకు ప్రత్యేక సంఘ నియామకం

న్యూఢిల్లీ, మే 9 పాలాం విమానాశ్రయం సమీపంలో ఈరోజు తొలిఘడియల్లో జరిగిన విమానప్రమాదం గురించి పూర్తి విచారణ జరపడానికి వెంటనే ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని నియమించేందుకు భారత ప్రభుత్వం నిశ్చయించింది అలహాబాదు హైకోర్టు పూర్వన్యాయమూర్తి శంకర్ శరణ్ న్యాయవాదాధ్యక్షుడుగా వుంటారు పార్లమెంటు సభ్యుడు వి బి గాంధీ, పౌర విమానయానశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి ఎన్ పత్రి సభ్యులుగా వుంటారు

ఈ విషయాన్ని ప్రకటిస్తూ సమాచారవిశ్వాసకశాఖ చేసినప్రకటనలో ఈ దిగువ అంశాలుకూడా వున్నాయి విమానం టేక్ ఆఫ్ తీసుకోవడంతోటే వాటిలిఫటంవున్న లోపంవిమానో ఇదమిద్ధంగా సాంకేతిక ప్రవీణుల పరిశీలనద్వారానూ, విమానశాస్త్రాధికారులు విచారణద్వారానూ తేలవలసివుంది వుంది అందుచేత ఈ విషాద సంఘటనకు కారణాలగురించీ, అందుకు బాధ్యతవహించీ తగు విచారణ జరిగేవరకూ ఎవరినీ తప్పపట్టరాదు విమానయానాలు జాతీయం కావాలన్నందు వలన విమానాల విషయంలో ఉద్యోగులు, సాంకేతిక ప్రవీణుల శ్రద్ధ తగ్గిపోతున్నట్లున్నదని కొన్నివర్గాలలో వల్లడి అయిన అభిప్రాయాలకు కూడా ఆస్కారంలేదు జాతీయం కావడం వల్ల సాంకేతిక ప్రవీణులు మొదలైన వారికేమీ బద్దంవుండరు పైగా సాంకేతిక ప్రవీణులు తాము జాగ్రత్తపరులనీ, శ్రద్ధగలవారనీ అనిపించుకొనటానికే ప్రయత్నిస్తారుగాని అశ్రద్ధకు తావివ్వరు

ఈ ప్రమాదంలో మరణించిన 18 మంది కళేబరాలను గుర్తింపుకోసము, శవపరీక్షార్థమూ ఇర్విన్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఈ దిగువ శవాలను బంధుమిత్రులు గుర్తించగా వారికిచ్చి కళేబరపంచాలాల్ కాశ్, ఎస్/ గోయింకా, ఆర్ వేణుమాల్, వి శంకరఅయ్యర్, కాప్టెన్ మెహరోనీ, లోపైలట్ బాలీ, రేడియో ఆఫీసర్ వాడ్కీ, వాంగ్సూ రత, కుమారి దీపాముఖర్జీ 18 శవాలలో 6 గుర్తించడానికి వీలులేనంతగా మాడి బొగ్గయిపోయాయి.

విధివిలాసం

ఈ ప్రమాదంలో మరణించిన మిస్ లేమన్ గురించి ఈ దిగువ వంకతులు తెలియవచ్చాయి. ఈమె, మిస్ జీన్ కోహెన్, మిస్ అనీతా విల్టర్ ఫ్లయిట్ హోస్టలర్స్‌గా సంవత్సరం నుంచీ బర్మాలో వుండి కతివారం అమెరికా బయలుదేరారు. వాళ్ళిద్దరూ టి. ఓ. ఎ. సి. కామెట్‌లో బయలుదేరి కలకత్తా సమీపంలో అది కూలిపోగా చనిపోయారు మొదట అనుకొన్న ప్రకారం ఈమె కూడా అందులో ప్రయాణం చేయవలసిందే కాని ఆఖరు క్షణంలో ప్రయాణం విరమించుకొంది తర్వాత ఇక్కడికివచ్చి ఈవిమానంలో ప్రయాణానికి ఏర్పాటు చేసుకొంది అయితే ఇప్పుడుకూడా పాస్‌పోర్టు ఎక్కడో మరిచిపోయి మరుసటి ప్రయాణం దాకా ఆగి విరమించుకొంది. కాని ఆఖరు క్షణంలో అది కనపడడం ఆమె ఇదే విమానాన్ని అందుకోవడం ఈ విధంగా చావడం జరిగింది.

కాప్టెన్ పోస్టీవాలా సంగతికూడా ఇంతే అయింది అసలు అతను దీని తర్వాత విమానంలో వెళ్ళవలసిందట కాని ఈ విమానం పైలట్ కాప్టెన్ మెహరోనీ కోరికపై ఇందులోనే ఎక్కాడట.

కామెట్ ప్రమాదం గురించి న్యాయ విచారణ

కలకత్తా సమీపంలో ఈనెల 3 వ సంభవించిన కామెట్ ప్రమాదం గురించి న్యాయ విచారణ జరపడానికి భారత ప్రభుత్వం ఏర్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సింగ్ బోర్డ్ చైర్మన్ ఎస్. ఎస్ లు, కూర్ను నియమించింది. తాయవకు మరి ముగ్గురు తోడ్పడతారు. వీరిలో బ్రిటన్ పౌరవిమాన శాఖ ప్రమాణాల ఇన్‌స్పెక్టరు టి ఆర్ సెల్వన్ ఒకరు. ఈ విచారణ 14 వ ప్రారంభం కావచ్చు

మద్రాసు వార్తలు

గవర్నమెంటు ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు 7 వ సమావేశమై గవర్నమెంటు ప్రెస్‌లో పనిచేసే కంటింజంటు సిబ్బందిని పూర్తిగా పనిచేసే కార్మికులుగ పరిగణించాలని తీర్మానించారు పెనిసెంషియరీ బ్రాంచి ప్రెస్‌లో పనిచేసే వారికి ఆలవెన్సును రు 8 నుండి రు 12 లకు పెంచాలని కూడ కోరారు.

* * *

సుఖరోగాల చికిత్సకు కట్టుదిట్టమైన సదుపాయము తయారు చేసేందుకు గాను మదరాసు ప్రభు

కొరియా కమ్యూనిస్టు ప్రతిపాదనల వివరణ

డల్లెస్ ప్రకటన; హారిసన్ ప్రశ్నలు

వాషింగ్టన్, మే 9 కొరియాలో శాంతిసాధనకు కమ్యూనిస్టులు చేసిన కొత్త ప్రతిపాదనలలో స్పష్టీకరించబడవలసినవీ, బహుశా మార్పుచేయవలసినవీ చాలా అంశాలు కలవని అమెరికా, సమితిలోని అమెరికా మిత్రదేశాలూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అమెరికా విదేశాంగమంత్రి జేమ్స్‌ఫాస్టర్ డల్లెస్ ఇవ్వాళ అన్నారు

పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఆయన, కమ్యూనిస్టుల ప్రతిపాదనలను గురించి గురువారంనాడు అమెరికా మంత్రివర్గం చర్చించిందనీ, తిరిగి విన్న మర్నాడు ఐసన్‌హోవరూ తాము వాటిని గురించి చర్చించారనీ తూడా చెప్పారు అభ్యంతరవీయమైన అంశాలు లేకుండా మాత్రం ఆయన చెప్పలేదు ఈ ప్రతిపాదనలు చాలా అంశాలను అయోమయంగా వదిలివేశాయి. అనిమార్పుచెందేవరకూ పాన్‌మున్‌జాంలో ఇంకా సంప్రతింపులు జరగవలసి వుంటుంది. యుద్ధఖైదీల తిరిగింపును పర్యవేక్షించే కమీషనులో చెకోస్లవేకియా, పోలండ్, స్వీడన్, స్విట్జర్లాండ్‌లు వుండాలని కమ్యూనిస్టులన్న దానిలో కొత్త ఏమీలేదు. గత ఆగస్టులో సమితి చేసిన తీర్మానం ఈబాలురాజ్యాలూ తిలవర్తరాజ్యాలుగా వ్యవహరించాలని స్పష్టంగా పేర్కొన్నది కమ్యూనిస్టుల మాటలన ఆ స్ట్రాంగ్ ప్రతిపాదన ఇండియాను అదనంగా చేర్చిందంతే అని డల్లెస్ అన్నారు.

కొరియాలో యుద్ధవిరమణ పరిగాక కమ్యూనిస్టులనైనా సరే ఏమీ అగ్రరాజ్యాల ఉన్నతిస్థాయి సమావేశం ఒకటి జరగాలని తాము ప్రతిపాదింపబోతున్నట్లు బ్రిటిషుప్రధాని చర్చిల్ వచ్చే వారం కామన్స్‌లో ప్రకటించ తలిచారని బ్రిటిషు పత్రికలు ప్రకటించాయి. అదంతవరకు నిజం? అని అడగగా డల్లెస్ ఆ ప్రతిపాదన గురించి తాము మీరా విన లేదనీ, బ్రిటిషుప్రభుత్వం ఏమీ తెలపలేదనీ అన్నారు. పాన్‌మున్‌జాం సంప్రతింపులకూ కమ్యూనిస్టులైనా సరే సమితిలో స్థానమిచ్చే విషయానికీ ఎట్టి సంబంధమూ లేదని మళ్లీ ప్రశ్నకు జవాబిచ్చారు.

హారిసన్ ప్రశ్నలు

పాన్‌మున్‌జాం సంప్రతింపులలో సమితి ప్రతినిధి వర్గ నాయకుడుగా పాల్గొంటున్న జనరల్ విలియం హారిజన్ నేడు కమ్యూనిస్టు ప్రతినిధులను చాలా ప్రశ్నలు అడిగారు. సమావేశానంతరం ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ, వాస్తవ విషయాలు తెలుసుకొనేందుకే తాను ప్రయత్నిస్తున్నామన్నారు స్వస్థలాలకు పోవాల్సిన యుద్ధఖైదీల సమస్యపరిష్కారానికి ఒకక్షుణ్ణమైన పథకం తయారయేందుకు చాలా వారాలు పట్టవచ్చునని పరిశీలకు లంటున్నారు కమ్యూనిస్టులు ప్రతిపాదించిన తిటస్థ రాజ్యాల కమీషన్ నిర్ణయాలు మెజారిటీ ఓటుమీద ఆధారపడి వుంటాయా? వీటో హక్కు వుంటుందా? తిరిగింపు కమీషనులోని దేశాలు తమ సేనలతో నిర్వహించవలసిన బాధ్యతలేవి? ఏరకమైన సేనలు వుండాలి? ప్రతి శిబిరమూ ఏ దేశాల సమష్టి అధీనంలో వుంటాయా లేక ఒక్కొక్క శిబిరం ఒక్కొక్క దేశం అధీనంలో వుంటుందా? రే దేశాలవారు ఎల్లా శిబిరాన్ని నిర్వహించాలి? ఖైదీలకు తిండి ఎవరు పెడతారు? అని హారిజన్ అడిగారు. శిబిరాలలోనూ, సైనిక అజమాయిషీ జరగడంలోనూ శాంతిభద్రతలలో వ్యవహరించాలనడం వల్లనూ, ఈ ప్రతిపాదనవల్లనూ ఈ సమస్యఅంతా గందరగోళం అయిందని హారిజన్ అన్నారు కమ్యూనిస్టుల ప్రతిపాదనలనుగురించి ఆలోచించడానికిముందు తమకు ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించాలన్నారు

కొరియాలో సైనికంగా యుద్ధవిరమణ జరిగినంత మాత్రాన జాతీయ సైనా ప్రతిపత్తికి ఏమీ భంగం కలగబోదని సమితిలో జాపై శ్యాతి ప్రతినిధి అయిన చియాంగ్ టింగ్ ఫూ ఇవ్వాళ తైపేలో అన్నారు. కొరియా సమస్యయావత్తూ రాజకీయంగా పరిష్కారమైపోతే తనప్రతిపత్తికి భంగం కలగవచ్చునన్నారు. బర్మా సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని తాము తెలుస్తున్నట్లుకూడా అన్నారు.

యుద్ధఖైదీలపై సంబంధించి కొరియా జనుల ప్రతిపాదనను తాము అంగీకరించజాలమని దక్షిణకొరియా మంత్రి సూన్ యంగ్ తై ఇవ్వాళ అన్నారు. కమ్యూనిస్టులు పేర్కొన్న రాజ్యాలలో రెండుపూర్తి కమ్యూనిస్ట్ రాజ్యాలనీ, ఒకటి కమ్యూనిస్టు పాలనలోని రాజ్యమనీ అందుకే తాము అందుకు అంగీకరించజాలమనీ అన్నారు కమ్యూనిస్టుల అమాంతం ప్రతిపాదన పరిశీలించి భారతదేశప్రతిపాదనకాని అన్యం కాదనీ, స్వదేశానికి పోవాల్సిన ఈ తిరకొరియన్‌లను వెంటనే విడిచిపెట్టి వేయాలనీ ఆయనన్నారు

సైనిక శిక్షణ కేంద్రంపై దాడి

సేబ్రిటిష్ ఏమానవావాహకాకర్ కెం విమానాలు నిన్న కొరియా ఉత్తరభాగంలో ఎనుమధ్యభాగంలోని ఒక సైనిక శిక్షణ కేంద్రం మీదా, పోర్ట్ బుల్ రేడియోస్టేషన్ మీదా దాడిచేశాయి. పూసాన్‌లో గతరాత్రి ఒకరైలులో అగ్నిప్రమాదం సంభవించి ఇద్దరు బ్రిటిషుసోల్జరులు మరణించారు ఒక కొరియాకూడా చనిపోయాడు మరొకడు గుర్తించరాని స్థితిగా కాలిపోయాడు

బ్రిటిష్, అమెరికన్ విమాన వాహకనౌకలమీద విమానాలు నిన్న కొరియా తూర్పు, పడమరతీరాలలోని కమ్యూనిస్టు స్థావరాలపై దాడులు జరిపాయని నౌకా ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

పాన్‌మున్‌జాంలో 10 వ తేదీ సంప్రతింపుల వైనం

పాన్‌మున్‌జాం, మే 10 కొరియా సంధి సంప్రతింపులలో నేడు కమ్యూనిస్టులు సమితి ప్రతినిధివర్గపు పెద్ద హారిజన్ విన్న అడిగిన ప్రశ్నలలో కొన్నిటికి సమాధానమిచ్చారు. అతర్వాత వారిరోరికపై రెండుదయం 8 గంటలకు సమావేశం వాయిదాపడింది

ఇవ్వాటి సమావేశం 59 నిమిషాల పేపు జరిగింది తమప్రజల ప్రతినిధులు పరిస్థితిని వివరిస్తే ఖైదీలంతా స్వదేశాలకు పోవడానికి అంగీకరిస్తారనీ, అప్పటికీ కొందరు అంగీకరించకపోతే, యుద్ధవిరమణానంతరం జరిగే ఉన్నతిస్థాయి రాజకీయసమావేశంలో వారిభవితవ్యం తేలేవరకూ వారిని నిర్బంధంలో వుంచాలనీ కమ్యూనిస్టు ప్రతినిధివర్గపు పెద్ద జనరల్ నామ్-ఇర్ వివరించారు. ప్రధానసమస్యలపై ఒప్పందం కుదిరితే తర్వాత వివరాలనుగురించి చర్చించుకోవచ్చు నన్నారు.

హారిజన్ తన ప్రశ్నలలో కొన్ని వివరాలకు సంబంధించిన జవాబు ఒప్పుకొంటూ, కమ్యూనిస్టుల ప్రతిపాదన ప్రాతిపదికగా కుదిరే ఒప్పందం అదరణసాధ్యంగా వుంటుందా లేక అవలు మూలమే వక్రమైనదాఅన్నది నిర్ణయించుకోవడానికి అవకాశ మన్నారు.

మహమ్మదలీ ప్రధాన మంత్రిత్వం

తూర్పు పాకిస్తాన్ ముస్లింలీగు తొడ్పాటుకు హామీ

ఢాక్కా, మే 9 తూర్పుపాకిస్తాన్ ముస్లింలీగు కార్యవర్గం నేడు ప్రధాన మంత్రి మహమ్మదలీకి తమ పూర్తి సహకారం హామీ ఇస్తూ తీర్మానించారు - 536 మందిలో 407 మంది సభ్యులు హాజరై ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేశారు అంతకుముందు మహమ్మదలీ తన పదవి స్వీకారానికి సంబంధించిన వివిధసమస్యలను వివరించి, 'ప్రస్తుత అశాంతి పరిస్థితిలో ముస్లింలీగులోని అందరూ విభేదాలు విస్మరించి ఐకమత్యంతో వుండాలని విజ్ఞప్తిచేశారు

తిర్వాతి కార్యవర్గం అధ్యక్షుడు నూరుల్ అమీన్‌లో విశ్వాసం వెల్లడించింది. 22 మందిమాత్రం ప్రతికూలంగా వోటుచేశారు ఆ వెంటనే పూర్వ కార్యదర్శి యూసఫలీచౌదరి అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించ ప్రయత్నించగా కొంతసేపు గందరగోళం జరిగింది

సమావేశంలో అసభ్యంగా ప్రవర్తించినందుకు 7 గురు సభ్యులపై శిక్షణదర్యాప్తు తీసుకోవడానికి కార్యవర్గం తీర్మానించింది ఈ ఏడుగురిలో యూసఫలీచౌదరి, సిల్హెట్ ఎం ఎల్ ఎ దివాన్ అబ్దుల్ బాకీత్ ప్రభృతులున్నారు.

సమావేశం జరుగుతూండగా బయట చాలామంది జనం చేరి కొందరు అమీన్ అనుకూల నినాదాలు, కొందరు ప్రతికూలనినాదాలూ చేశారు ఉభయులూకూడా మహమ్మదలీకి అనుకూల నినాదాలేచేశారు.

అవామీలీగ్ అధ్యక్షుడు సురవర్దీ గతరాత్రి ఇక్కడ ఒక పెద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తూ తూర్పుబెంగాలులో నూరుల్ అమీన్ ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేసి 92 ఎ సెక్షన్ ప్రభుత్వం అమలుజరపాలన్నారు ఈ మంత్రివర్గం ప్రజలకు ప్రాతినిధ్యం వహించడంలేదనీ, కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూకూడా ముసిలీగు సంస్థలన్నీ రద్దుచేసి వెంటనే జనరల్ ఎన్నికలు జరపాలన్నారు.

ఇండియా పాకిస్తాన్ ప్రధానుల సభ

ఢిల్లీకి కరాచీ ఉద్యోగుల ప్రయాణం

కరాచీ, మే 9. ఇండియా, పాకిస్తాన్‌ల ప్రధానుల సమావేశం కోసం రంగాన్ని సిద్ధం చేయడానికి భారతప్రభుత్వం ఉద్యోగులతో సంప్రదింపులు జరిపే నిమిత్తం పాకిస్తాన్‌నుంచి, ఆ ప్రభుత్వాల విదేశాంగశాఖ కార్యదర్శి ఆక్తార్ హుస్సేన్, సంయుక్త కార్యదర్శి ఆగాహిలాలీలు నేడు ఢిల్లీకి బయలు దేరారు.

పల్లాండ, పరంగల్లు జిల్లాల్లో క్షామ నివారణ

ప్రభుత్వంచేస్తున్న కృషి వివరణ

హైదరాబాదు, మే 9: సంస్థాన ప్రభుత్వపు కరువు నివారణ సంఘం వారు ఇంతవరకూ కొనక ప్రాంతాలలో కరువు నివారణ పనులకై రూ 16,10,000 లూ, తక్కావీగా పంచడానికై రూ 6,78,000 లూ మంజూరు చేసినట్లు కరువు నివారణ కమిషనరు నాగేంద్రబహదూరుగారు నేడు ఆంధ్రపత్రిక విలేఖరితో చెప్పారు.

నాగేంద్ర బహదూరుగారు కొనక ప్రాంతాల పర్యటన ముగించుకొని శనివారం తిరిగివచ్చారు ల్యాండ్ రెవిన్యూ తక్కావీ బాకీల వసూలు విషయంలో ఆచితూచి వ్యవహరించవద్దనీ, వసూలు వ్యవహారం నెమ్మదిగా సాగించమనీ కలెక్టర్లకు ఉత్తరువులు పంపినట్లు కూడా ఆయన చెప్పారు

పరిధైన వానలులేని కారణంగా పరంగల్లు జిల్లాలో మానేరు పంపర్సిరంకన్నా నిరుడు పంటలు బాగున్నవి కిష్టిరం దాదాపు 28,000 ఎకరాలు తగ్గిపోయింది పరిస్థితి చక్కబడుటకై కరువునివారణ సంఘంవారు యల్లందు, పెట్టిపల్లి, మధిరలలో రోడ్డునిర్మాణం పనులకూ, బావుల త్రవ్వకాలకూ లక్షా యాభైవేల రూ. లు మంజూరుచేశారు 86 చెరువులకు మరామత్తులు జరుగుతున్నాయి.

నల్లగొండజిల్లాలో పబ్లిక్ వర్క్స్ శాఖవారు 6 లక్షల రూ లు ఖర్చుయ్యే చెరువు మరామత్తు పనులకు లూను కొన్నారు ఇవిగాక ఇంకా వారు తలపెట్టిన ఇరిగేషన్ పనులు చాలా మంది పనివారికి చేతులనిండా పని కల్పిస్తాయి

బీరంగాబాదు జిల్లాలో కొమూరికి ఎక్కువగా గురియైన తాలూకాలు బాన్‌కార్డ్, కన్నెడ్, సిల్లోడ్ తాలూకాలని కమిషనరుగారు చెప్పారు ఆ ప్రాంతమంతటా వేలలోపల సీటిజలు బాగా తగ్గిపోతూ వస్తున్నతి బావులు ఎండిపోతున్నాయి. రోడ్డుపనులకు రూ 8½ లక్షలు మంజూరయింది 3980 మంది కూలీలు తలా 10 అణాలమొదలు రూ పాయి దాకా రోజుకూలీ సంపాదించుకొంటూ కాలక్షేపం చేస్తున్నారు పశువులు మేతకనీ చెరువులు బాగుపరచడానికనీ, బావుల త్రవ్వకానికనీ, వాటిని ఇంకా లోతు తీయడానికనీ, ప్రత్యేకంగా పెద్దపెద్ద మొత్తాలు మంజూరు చేయబడినాయి బోరింగు యంత్రాలు కొనడానికి 3 లక్షలు రూ లు మంజూరుచేశారు. అడవుల్లో పశువులు ఉచితంగా మేపుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

ఖిడ్ జిల్లాలోని 180 గ్రామాల్లో పూర్తిగానూ, 200 గ్రామాల్లో పనమాత్రానికిస్తు పనులు ఆపాలు క్షామనివారణ పనులలో పనిచేసేవారికి పాలపొడీ, విటమిన్ మాత్రలు ఇవ్వడానికి ఏర్పాట్లుచేశారు

రాయచూరుజిల్లాలో రు 3,70,000 దాకా ల్యాండు రెవిన్యూ అప్పులకు ఉత్తరువయింది. ఉస్మానాబాదుజిల్లాలో కాటకనివారణ పనులకూ, తక్కావీకి లక్షా యాభైవేల రూ.లు మంజూరైంది రూ. 90,000 దాకా ల్యాండు రెవిన్యూ అప్పులకు ఉత్తరువు చేశారు.

ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు పరిస్థితి చక్కబడుటకు చాలియున్నవనీ, ఆందోళన పడవలసిన కారణం లేదనీ, ఇటీవలి వానలవల్ల నల్లగొండ జిల్లాలో కొన్ని తాలూకాల పరిస్థితి కొంత బాగుపడిందనీ నాగేంద్ర బహదూరుగారు చెప్పారు. (స్వ వి)

హైద్రాబాదు తయారు చేసిన కొత్త కుంపట్లు

నికిందరాబాదు, మే 9: ప్రపంచ ఆరోగ్య సంస్థ, సమితి వైజ్ఞానికసంఘం ఇత్యాది సంస్థల కృషి ధర్మమూ అని హైదరాబాదు 'చూలాల' (పాగరాజని కుంపట్లు) పేరు ప్రపంచంలో చాలా దేశాలకు పాకిపోయినట్లు తెలుస్తున్నది. పని కానీపట్లో నే తెమిల్చే, ఈ పటాటోపంలేని పరికరం ఇప్పుడు మెక్సికో, జమైకా, కోస్టారికా, ఫీజీ దీవులు, పెకింగు, టిబెట్టు, రంగూను, బాంకాకు మొదలైన దేశాలయందు బాగా వాడుకలో నున్నది. అరబ్ దేశాల్లోనూ, ఆఫ్రికాలోనూ కూడ దీనిని వాడుతున్నారు

ఈ పరికరాన్ని సృష్టించిన హైదరాబాదు ఇంజనీరింగు, పరిశోధనల ప్రయోగశాలల యొక్క కృషి విప్రపంచ ప్రసిద్ధి గడించిన విజ్ఞాన పత్రికలూ, ఇంజనీయర్లూ మొదలైనవారు చాలామంది శిరసా వహించి మెచ్చుకున్నారు.

శ్రీ ప్రకాశం పంతులుగారు

మదరాసు, మే 10. ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు మలబార్ నుండి ఇవ్వాళ ఉదయం మదరాసికి తిరిగి వచ్చారు

కాపనపభా కృషికార్మిక్ పార్టీ నాయకుడు శ్రీ గౌతులచ్చన్నగారు బళ్లారినుండి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు.

ఉస్మానాబాద్ జిల్లాలో రైతు నిజాయితీ

హైద్రాబాద్ మంత్రి పర్యటనలో విచిత్ర సంఘటన

నికిందరాబాదు, మే 9: గతివారం ఉస్మానాబాదుజిల్లాలో చేసిన ప్రమాంతి పర్యటనయందు హైదరాబాదు గ్రామ పునరుద్ధరణశాఖమంత్రి దేవీసింగ్ చౌహాన్ గారు ఒక విచిత్రమైన అనుభవం పొలయ్యారు

మంత్రిగారు లోహారా అనే ఒక గ్రామంనుంచి తీపులో బిల్లిపోలోతుండగా బాధు గోపాల్ అనే ఒక గ్రామస్థుడు అదరాబాదరాగావచ్చి కొయకు అడ్డంగా నిలబడ్డాడు మంత్రిగారు కిందికి దిగిపోయి పంగలేమిటని అడిగారు తన బావిలో పూడు బాగా చేరిపోయిందనీ, బావిలో నీళ్లు లేక తన పంటపైరుఅంతా ఎండిపోతున్నదనీ, వచ్చి చూచిపొమ్మనీ ఆ గ్రామస్థుడు మంత్రిగారిని వేడుకొన్నాడు మంత్రిగారు అతిని మాట కనుమ్మకం మీద బావిలో పూడుతీయించడానికి వంద రూపాయలు మంజూరు చేశారు అయితే అతడు ఆ మొత్తం పుచ్చుకో నిరాకరించాడు. పూడికతీయించడానికి అంతమొత్తం అవసరం లేదనీ, 50 రూ లు చాలుననీ చెప్పాడు. అతని నిజాయితీ చూద్దామని మంత్రిగారు ఫరవాలేదులే పుచ్చుకొమ్మని ఎంతగానో తొందర చేశారు. కాని ఆ ఆసామి పసేమిరా వద్దన్నాడు. అతని అమాయకత్వానికి మంత్రిగారు చాలా సంతోషించి, అతనికి 48 గంటలలోపల 90 రూ లు ఇవ్వవలసిందిగా కలెక్టరుకు ఉత్తరువు చేశారు.

ప్రజాసభలో మైసూరు ప్రాతినిధ్యం హెచ్చింపు

డీలిమిటేషన్ కమిషన్ నిర్ణయం

బెంగుళూరు, మే 9: బళ్లారిజిల్లాలో నిరి తాలూకాలను మైసూరులో కలుపుతూ వుండడంవల్ల ప్రజాసభలో మైసూరు ప్రాతినిధ్యం పెంచ డీలిమిటేషను కమిషనువారు నిశ్చయించారు. ఇప్పుడు మైసూరుకు ప్రజాసభలో 11 స్థానాలు వున్నాయి ఇక ముందు 13 స్థానాలు వుంటాయి రాష్ట్రీయ ఎసెంబ్లీ సభ్యుల సంఖ్యను 99 నుండి 117 కు పెంచడానికి గూడా కమిషను నిశ్చయించింది.

సోమవారమునాడు కమిషనువారు కూర్గు ప్రతినిధులను కలుసుకుని కూర్గు అసెంబ్లీ సభ్యుల సంఖ్యను, ప్రజాసభలో కూర్గు ప్రాతినిధ్యమును నిర్ణయిస్తారు.

లావోస్‌లో వియత్మిన్ విజృంభణ విరమణ?

ఫ్రాన్సుకు వియత్‌నాం ప్రధాని అభ్యర్థన

సైగాన్, మే 9: వియత్‌నాం ప్రభుత్వంతో సంప్రదించకుండా ఇండో-చైనా యుద్ధాన్ని అంతర్జాతీయం చెయ్యాలన్న నిర్ణయాన్ని చేయవద్దని ఫ్రాన్సునుకోరుతూ వీట్‌నాం ప్రధాని సుయిన్‌వాన్ తాం ఫ్రెంచిమంత్రి జాన్ లెతర్నూకు ఒక ఉత్తరం వ్రాశారు

అయితే ఇప్పుడు వియత్‌మిన్ సేనలు లావోస్ పొరాటాన్ని తాత్కాలికంగా పరిహరించుకొన్నట్లు కన్పిస్తున్నందువల్ల ఫ్రెంచి వారు ఈ యుద్ధాన్ని అంతర్జాతీయం చేయడం మాట అటుపుంచి, సమితిముందుకు కూడా తీసుకుపోక పోవచ్చునని రాజకీయ విమర్శకులు అంటున్నారు.

ఫ్రెంచివారి భయం

అందుకువారు చూపిస్తున్న కారణాలు యీ విధంగావున్నాయి. (1) ఈ సమస్యను సమితి దాకా తెస్తే, అచ్చట ఫ్రాన్సుకు శిక్షితంతమయిన ఆరబ్, ఆసియారాజ్యాల మద్దతులభించడం కష్టం (2) సమితిలో యీ విషయాన్ని కదిపి, యీ యుద్ధంలో దానికి ప్రమేయాన్ని కల్పిస్తే, చైనా వారు ఖచ్చితంగా కొరియాలో ఉత్తరకొరియకు సహాయం చేసినట్లు రాగల రన్న భయం (3) పోతే ఇప్పుడు ఇండోచైనాలో వర్షఋతువు ప్రారంభం అయింది కాబట్టి వియత్‌మిన్‌లు పెద్ద ఎత్తున దండయాత్రకు సరోవరమే పూడు నెలలదాకా పూనుకొనే పనికాదు లేకపోవడం ఈ అన్ని కారణాలను పురస్కరించుకొని ఫ్రాన్సు ఈసమస్యను సమితిముందుకు తీసుకు రావడంగాని, తీసుకువచ్చి, ఈ యుద్ధంలో ప్రమేయం పెట్టుకోవలసిందని సమితిని కోరడంగాని చేయకపోవచ్చునని ఈవర్గాలవారు చెబుతున్నారు. అదీకాక ఈ యుద్ధాన్ని అట్లా అంతర్జాతీయం చేస్తే వీట్‌మిన్‌లకు అంతర్జాతీయ ప్రతిపత్తి కల్పించినట్లవుతుందని గూడా ఫ్రాన్సు భయపడుతున్నది. పోతే ఒకవేళ సమితికి తాము చేసే ఈవిజ్ఞప్తి జయప్రదం అయి ఇప్పుడు ఇండోచైనా పేరుమీదుగా తనకు లభిస్తున్న సహాయం కన్నా ఎక్కువసహాయం లభిస్తుందన్న ఆశ ఈఫ్రాన్సుకు ఏతోలాగా లేదు

వియత్‌మిన్ సైన్యాల ఉపసంహరణ.

కాగా ఇప్పుడు లావోస్‌లో రాజధాని లాంగ్ ప్రబాంగ్‌కు 20 మైళ్ల దరిదాపులు దాకా వచ్చిన వీట్‌మిన్ సైన్యాలు, ఉత్తర్రాభిముఖంగా ఉపసంహృతాలవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి ఈసైన్యాల ఈ ఉపసంహృతిని ఇప్పుడు పరిశీలకులు పలువిధాలుగా వ్యాఖ్యానిస్తున్నారు ఈ సైన్యాలను నడుపుతున్న వీట్‌మిన్ సేనాని జనరల్ నోగౌనవీయెడ్, తన బలాల పోటరితనం తగ్గినట్లు గ్రహించడం వల్లను, ఫ్రెంచివారిమీద యుద్ధాన్ని సాగించే శక్తి సామర్థ్యాలు, సాధనసంపత్తి తన సైన్యానికి కొరవడినట్లు ఆయన భావించినందువల్లనూ ఈ ఉపసంహారం కొనసాగుతున్నదని ఫ్రెంచివారు అంటున్నారు. కాని యుద్ధవ్యవహారాలు తెలిసినవారు మాత్రం ఈ వర్షపు రోజుల్లో ఇటు దండయాత్రను కొంత ఓపరిల్లజేసి, అటు కాంకింగ్ డెల్టామీద వీట్‌మిన్ శక్తిని కేంద్రీకరించడానికి ఆయన ఈ పని చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. అదీకాక వీట్‌మిన్ సైన్యం తొలూకు వారు చాలామంది లావోస్ గ్రామాల్లోను, పట్టణాల్లో జనపదాల్లోను మిగిలిపోవడం గూడా గమనించదగిన విశేషంగా వీరు స్పష్టంచేస్తున్నారు స్వతంత్ర లావోస్ ప్రభుత్వం పట్ల ప్రజల మనస్సులను అభిముఖంచేసి, వీట్‌మిన్ దండయాత్రను సుగమం చేయడానికి జనరల్ గియాడ్ ఈ ఎత్తు వేసినట్లు వీరు భావిస్తున్నారు

పారిస్‌కు లావోస్‌రాజు ప్రయాణం

వీట్‌మిన్ దండయాత్రవచ్చి పెత్తిమీద తూర్పున్నప్పుడు లాంగ్ ప్రబాంగ్ నుపదిలివిని రాకరించిన లావోస్ రాజు సిసవాంగ్ వాం నేడు ఆరోగ్యాన్ని బాగు చేయించుకొనే నిమిత్తం పారిస్‌కు పోవడానికి అంగీకరించినట్లు నేడు ఒక ప్రకటన వెలువడింది ఈయన మే 28 వ సైగాన్ నుంచి పారిస్‌కు బయలుదేరుతారు.

ఫ్రెంచి రైలుకు ప్రమాదం

వీట్‌మిన్‌లు ఉపయోగించిన మైన్‌లు కారణంగా ఒక ఫ్రెంచి యూనియన్ రైలు బండికి ప్రమాదం జరిగి 19 మంది ఫ్రెంచి సైనికులు చచ్చారు మరో 17 మంది గాయపడ్డారు.

'సమితికి తాయ్‌లాండ్ ఫిర్యాదు చేయాలి'

అమెరికా అభిమతం

వాషింగ్టన్, మే 9: ఇండోచైనా సమస్యను అంటే లావోస్‌పై వీట్‌మిన్‌ల దండయాత్రను గురించిన విషయాన్ని తాయ్‌లాండుచేత సమితిలో ఫిర్యాదు చేయించడానికి అమెరికా ప్రయత్నం చేస్తున్నది తాయ్ ప్రభుత్వం ఈ విషయాన్ని సమితిలో ప్రతిపాదిస్తే తాను, ఆ ప్రతిపాదనను బలపరచగలనని అమెరికా ప్రభుత్వం తాయ్‌లాండుకు తెలియజేసి వున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యను తనమీద జరిగిన దురాక్రమణగానాగాక, ప్రపంచశాంతికి భంగకారి అయిన విషయంగా తాయ్‌లాండ్ సమితిలో ప్రతిపాదిస్తే అమెరికా ఎంతో సంతోషిస్తుందని ఆయన నేడు మధ్యప్రాచ్య రాజ్య పర్యటనకు పోతూ పోతూ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టం చేశారు

కాగా, ఈ సమస్యను సమితి ముందుకు తీసుకురావడానికి అయిన పద్ధతులు ఏమిటోగూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు. సమితి ధర్మప్రణాళికలో ఈ ప్రపంచ శాంత్యుపద్రవాన్ని గూర్చి వున్న రెండు అంశాల్లో దేనిక్రిందనైనా తీసుకురావచ్చు లావాస్‌మీద వస్తుతఃజరుగుతున్న దురాక్రమణ జరిగింది అందువల్ల ధీన్ని దురాక్రమణ సూత్రం క్రింద సమితిలో కదపవచ్చు అయితే తాయ్‌లాండు మీద వీట్‌మిన్‌ల దురాక్రమణ జరుగలేదు అందువల్ల సమితి ధర్మ ప్రణాళికలోని 34 వ అంశాన్ని పురస్కరించుకొని, శాంతికి భంగం కల్గించే పరిస్థితి క్రింద దీన్ని చర్చకు అవకాశం తీసుకురావచ్చు అని ఆయన అన్నారు.

నేటి ఉష్ణోగ్రత

మదరాసు, మే 10: ఇవ్వాళ నగరంలోని ఉష్ణోగ్రత - 107 8

నెహ్రూ ఉద్బోధ

[1 వ పేజీ తరువాయి]

లుగా చీలదీయాలని కమిషనువారు రాష్ట్రీయ ప్రభుత్వాలకుసూచించాయి. చిన్న మొత్తాలను కూడబెట్టడానికి స్త్రీలు గతి మార్చిలో ప్రారంభించిన ఉద్యమము ప్రోత్సాహకరంగా నున్నది ఒక్కవారం కృషిలో 50 లక్షల రూపాయలు వసూలైనది. ఇంకా 50 లక్షల రూపాయలు యివ్వడానికి వాగ్దానాలు చేశాయి, యూనివర్శిటీ మహిళాసభ సహాయంతో నుంచి ఇంకొన్ని సంస్థల సహాయంతోను ఈ కృషి సాగించాము. ఈ కృషిని శాశ్వతం చేయాలనే మా తపన అయి వచ్చాయి"

స్థానిక మైన పనులను ప్రోత్సహించడానికిగాను పథకంలో 15 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించబడినవి. ప్రజలు బిచ్చికంగా చేసిన పనిని తిరువాతి పాగించే అవశ్యకతను గూర్చి పలుసంఘంవారు విచారించారు. స్థానికమైన పనులు ప్రభుత్వ సంస్థల ద్వారా కాక, స్థానికప్రజల ఉత్సాహం ద్వారా నెరవేరినట్లయితే అవశ్యకతను ఒక సభ్యుడు స్పష్టంచేశాడు స్థానిక కార్యక్రమోద్దేశం యిదేనని ఆయన అన్నాడు ప్లానింగు కమిషను సభ్యులు ఈవిషయాన్ని అంగీకరిస్తూ ప్రజలు బిచ్చికంగా పనిచేసి నిర్మించిన పనులను పాగించడం అవసరమవడం వల్ల జిల్లాఅధికారుల సహాయం, స్థానిక స్వపరిపాలనా సంస్థలసహాయం పుచ్చుకోవాలనీ అన్నారు. కేరళలో, ముఖ్యముగా విద్యార్థులలోను, యువకులలోను ఉత్సాహం అపరిమితంగా వున్నది గనుక, ఈఉత్సాహాన్ని క్రమమైన పద్ధతులలో ఉపయోగించుకోడానికి యేర్పాటులు చేయాలని చాలామంది సభ్యులు అన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులలోను, ఇతర అభివృద్ధి పథకాల్లోను విద్యార్థుల సహాయము పుచ్చుకునే విషయంపై తర్కం జరిగింది ఇట్టివేరచేసే విద్యార్థులు భోజనఖర్చుల విషయమైగూడా చర్చ జరిగింది. విద్యార్థులసహాయం పుచ్చుకోటానికి యిటీవల ఒకవిధకం తియ్యరైందని రక్షిస్తూ ప్రభుత్వాలతో ఆలోచించి త్వరలో ఆ పథకాన్ని ఖచ్చితమైనదిగా చేస్తారని కమిషను సభ్యులు తెలిపారు.

బళ్లారి జనాభాలెక్కలు సరియైనవిగావు

(1 వ పేజీ తరువాయి)

ద్యోగి ద్వారా ఒక విజ్ఞప్తిని సమర్పించడాన్ని విమర్శించుచూ ముదాసు శాసన సభ్యులు, కృషికార్మిక పార్టీవారు అయిన గౌతు లచ్చన్నగారొక ప్రకటన చేస్తున్నారు. ఆప్రకటనలో యిలా వున్నది:

తన ప్రత్యేకోద్యోగి శేషగిరిరావుగారి ద్వారా మైసూరు సంస్థాన ప్రభుత్వం శ్రీమిశ్రాకమీషనుకు చేయబడిన విజ్ఞప్తిని పంపించిన దన్న వార్త మాకు విస్మయం కలిగించింది ఈవివాదానికి సంబంధించిన పత్రాలన్నింటి పట్ల బళ్లారిలో శ్రీమిశ్రావంటి ప్రముఖ న్యాయమూర్తి పాత్రుడులు పేర్కొనున్న ఈసమయంలో సంస్థాన ప్రభుత్వం ఇలా చేయడం న్యాయవిధానాలన్నింటికీ వ్యతిరేకం ఈవివాదంలో మైసూరు సంస్థాన ప్రభుత్వం మూడవ పక్షం మాత్రమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వారికి అమలులోనూ వుండడమంటూ జరిగితే చేశాగాని ఈసమస్యతో వారికేమీ సంబంధం లేదు. కనుక కేంద్రప్రభుత్వ నిర్ణయం వచ్చేవరకు వారు ఓపిక పట్టవలసింది. ఇప్పుడీ సమస్యలో సంస్థాన ప్రభుత్వం వారు జోక్యం కలిగించుకొనడం అన్యాయం. పైగా అప్పటికి తమకు సంక్రమించబడిన అధు తొలూకాలను బళ్లారి లేకుండా తీసుకొనబోతున్నారు వారు చెదిరిస్తున్నట్లు కూడా తెలుసున్నది.

శ్రీమిశ్రా విచారణ సందర్భంలో ప్రభుత్వ స్థాయిలో మూడవ పక్షం వారు జోక్యం కలిగించుకొనడంవల్లే ఆంధ్రులకు అన్యాయం జరగవచ్చు అయితే మద్రాసు మంత్రులు శ్రీకంఠరెడ్డి, నాగన్న గౌడలతో ఏవరయినా సరే ఈవిచారణ జరిగేవోటికి వచ్చి బహిరంగంగా తాము చెప్పదలుచుకొన్న విషయం చెప్పవచ్చు అంతేగాని గుసగుసల ధోరణిలో మంతనాలు జరపడం పాడిగాదు పైగా మిగతా తాలూకాల అభ

2 వ గొప్ప వారము
సెలెక్ట్ (మద్రాసు)
బదరీనాథ్ యాత్ర
న్యూ థియేటర్సు లిమిటెడ్ వారి
హిందీలయాల పురాణ గాథ
యాత్రిక్
(తెలుగు కామెంటరీతో)
రోజూ 2 ఆటలు;
మ 3 15 & సా 6 30 లకు

ఇండస్ట్రీస్ & కామర్సు డిపార్టుమెంటు, మద్రాసు

ప్రకటన

దినపత్రికలలో వివరించిన పాలిటెక్నిక్స్‌లో వివిధ వృత్తివిద్యలలో "కాంపిటెంట్ సర్టిఫికేట్లు" బహూకరించుటకు 1953 జూన్‌లో పరీక్షలు జరుపబడును.

1 సెంట్రల్ పాలిటెక్నిక్, మద్రాసు —
(1) బిల్డింగ్ & స్ట్రక్చరల్ డ్రాయింగు
(2) మెకానికల్ డ్రాయింగ్
(3) మెటల్ వర్క్స్ డ్రాయింగు
(4) సినిమా ఆపరేషన్
(5) కంపోజింగ్ & ప్రూఫ్ రీడింగు
(6) టెక్స్‌టైల్ డైయింగు
(7) ఎలెక్ట్రిక్ గ్యాస్ వెల్డింగు
(8) లైట్ మెటల్ కాస్టింగ్
(9) ప్లంబింగ్ (10) ఫిట్టింగ్

2. తిరుచినాపల్లి పాలిటెక్నిక్, మధుర —
(1) కమ్మరి పని
(2) కాలికెట్ మేకింగు
(3) ఫిట్టింగు (4) మాంట్లింగు
(5) బొమ్మల తయారీ (6) టెక్సిటైల్

3. కేరళ పాలిటెక్నిక్, కోజికోడ్ —
(1) కాలికెట్ మేకింగు
(2) ఎలెక్ట్రిక్ & గాస్ వెల్డింగు
(3) జనరల్ మెకానిక్సు
(4) లైట్ మెటల్ కాస్టింగు

4 ఆంధ్రా పాలిటెక్నిక్, కాకినాడ —
(1) జనరల్ మెకానిక్స్ (2) చెక్క పని

5 రాయలసీమ పాలిటెక్నిక్, బళ్లారి —
(1) ఆటో పెర్వీసింగ్
(2) బ్లాక్ స్మిత్రీ (కమ్మరి పని)
(3) కాలికెట్ మేకింగు
(4) జనరల్ మెకానిక్సు

6. కర్ణాటక పాలిటెక్నిక్, మంగుళూరు, —
(1) ఆటో పెర్వీసింగు
(2) కాలికెట్ మేకింగు
(3) ఎలెక్ట్రిక్ & గాస్ వెల్డింగు
(4) జనరల్ మెకానిక్సు
(5) సేమ్ అల్లికము

7 ఆర్థర్ హోప్ పాలిటెక్నిక్, కోయంబత్తూరు —
(1) ఆటో పెర్వీసింగు
(2) రేడియో పెర్వీసింగు

ఆయా వృత్తులలో అధ్యయనము చేసి పంపిన అనుభవము కలిగియున్న పైన్నటి కాండిడేట్లు కూడా యీ పరీక్షలకు కూర్చొనవచ్చును ఈ పరీక్షలను గూర్చిన పూర్తి వివరములు ఆయా పాలిటెక్నిక్ ప్రిన్సిపాలులకు, స్వంత అడ్రసు గల కవరుతోటి, వ్రాసి తెలిసికొనవచ్చును

దరఖాస్తులు ప్రిన్సిపాలులకు పంపుటకు ఆఖరు తేది 10 జూన్ 1953.

పెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం తాలూకా అర్ధవరము గ్రామములో వేంచేసి యున్న శ్రీ బాలచంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపము రిపేరు చేయుటకు అగు సుమారు 2500 అంచనా గల పనులు చేయుటకు పిలుపు వేయబడిన పెండరు పదరు దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే 16-5-53 తేదీ అవగా సోమవారము జరుగు కంటలకరణ పదరు దేవస్థానములో తీసికొనబడును ప్రతి పెండరుతోటి రు. 185/-లు చెల్లించి రసీదు పెండరు దరఖాస్తుతో జతపర్చవలయును మిగతా వివరములు పదరు దేవస్థానము ఎగ్జిక్యూటివుగారి ఆఫీసులో ఆఫీసు పని చేయు కాలములో తెలిసికొనవలయును

అర్ధవరము 8-5-53. } పి సరసయ్య, ఎగ్జిక్యూటివు ఆఫీసరు, శ్రీబాలచెంకటేశ్వరస్వామి దేవస్థానం

NEVER AT SO LOW PRICE
High Class Machine Swiss Made
GTD 10 YEARS WATERPROOF No 5
Size 10½
15 Jewels Stainless Steel Case 40/-
15 Jewels Non Water Proof 32/
5 Jewels Rolled Gold Case 22/-
GERMAN POCKET WATCH 10/-
CATALOGUE FREE ON REQUEST
FREE INDIA WATCH CO.
POST BAG NO 6724 CALCUTTA 7

Edited, Printed & Published by K. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras.

విజయవాడే ఆంధ్ర రాజధాని

ఆంధ్రనాయకులకు విజ్ఞప్తి

తెనాలి, మే 2: ఏ విధంగా చూచినా ఆంధ్రరాజధాని కావదగిన పట్టణం విజయవాడేనని వివరించుచూ, జూన్ ఒకటవ తేదీన జరుగనున్న సమావేశంలో ఆ విధంగా ఏకగ్రీవంగా తీర్మానించమని ఆంధ్ర శాసనసభ్యులను అభ్యర్థిస్తూ ఆంధ్రరాష్ట్ర రజక లేబర్ యూనియన్ పంచాలకుడు పెనుమాక శ్రీరాములుగారొక ప్రకటన చేస్తున్నారు రాజకీయ విభేదాలకు స్వస్తిచెప్పి యావదాంధ్ర ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని రాజధాని నగరం నిర్ణయించవలెనని, రాజధానిని ఏ మూరుమూలనో నిర్ణయించి పట్టయితే ప్రజలు అనేకకష్ట నష్టాలకు గురికావలసి వస్తుందనికూడా ఆ ప్రకటనలో వున్నది.

తిరుపతికి శ్రీ కోటిరెడ్డి రాక

భవనాల పరిసర దేశాల పరిశీలన

తిరుపతి, మే 8: శాసనసభ కాంగ్రెసుపక్ష ఉపనాయకులు శ్రీ కోటిరెడ్డి నేడు ఇక్కడకు వచ్చారు తాత్కాలిక రాజధాని నెలకొల్పడానికి వీలవుతుందేమో పరిశీలించడానికి వీరువచ్చారు. దేవస్థానంవుద్యోగి శ్రీనివాసయ్య రెడ్డిగారితో కలిసి వారు దేవస్థానంకు చెందిన వివిధభవనాలను, హాతిరాంజీమఠం, మున్నగునవి చూశారు. చంద్రగిరివెళ్లి అక్కడ విజయనగరం వంశీకులకు చెందిన రాజభవనం పరిశీలించారు. అది గవర్నరు నివాసానికి తగునని తమ అభిప్రాయం వెలిబుచ్చారు 'సచివాలయాన్ని ప్రభుత్వం వసతి చేసుకుంటే యాత్రికులకు యిబ్బంది కాదా?' అని ఒకరు ప్రశ్నించగా వారికి వేరే సౌకర్యాలు కలుగజేయబడగలవని శ్రీ కోటిరెడ్డిగారు సమాధానమిచ్చారు తిరుమలై కొండలలో పాటుమదనపల్లె సమీపంలోని కొండలు గవర్నరు వేసవివిడిదికి పనికివస్తవని శ్రీ కోటిరెడ్డి అన్నారు. స్వ వి

17-వ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల మహాసభ తేదీ మార్పు

17-వ ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల మహాసభలు లోగడ ప్రకటించినట్లు ఈ నెల 24 వ తేదీ కాకవచ్చే నెల 2 వ తేదీన జరుగుతవని సదరు మహాసభలకు అధ్యక్షులు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పసుపులేటి కృష్ణమూర్తిగారు ప్రకటిస్తున్నారు.

"ఐక్య కర్ణాటకానికి మైసూరు విముఖం కాదు"

ముఖ్యమంత్రి హనుమంతయ్య గారి పునరుద్ఘాటన

మాంగళూరు, మే 8. సంయుక్త కర్ణాటక రాష్ట్ర నిర్మాణము పట్ల మైసూరు ప్రభుత్వంగాని, మైసూరు ప్రజలుగాని ప్రతికూలంగా లేరు మైసూరులోను, మైసూరు శాసనసభలోను కన్నడీయులు మాత్రమే గాక, ఆంధ్రులు, తమిళులుగూడా వుండడం వల్ల మైసూరు ఐక్యకర్ణాటకం కోసం ఆందోళన చేయలేదు' అని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారు నేడు యిక్కడ పునరుద్ఘాటించారు.

నేటిరాత్రి ఒక పెద్దబహిరంగ సభలో ఉపన్యసిస్తూ పరిపాలనా సౌకర్యానికిగాను మైసూరును ఆనుకుని వున్న ప్రాంతాలు మైసూరులో చేరడం సంస్థాన ప్రభుత్వానికి సమ్మతేనని హనుమంతయ్యగారు అన్నారు.

జయప్రకాశ్ భూదాన యాత్ర

తొలిసాటి సంపాదన

హైదరాబాదు, మే 9. వినోబా భావే భూదానయజ్ఞ ప్రచారార్థం మహాబూబ్ నగరు జిల్లా పర్యటన గావిస్తున్న ప్రజాసోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణగారు తొట్టతొలిరోజున 870 ఎకరాల భూములూ, రెండు ఎద్దులూ, 2139 రూపాయల నగదూ సంపాదించగలిగారు

జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యాసం విన్నవిమ్మట, పాపం ఒక కార్మికుడు మనస్సు దలించివేయబడి, ఉద్యమంలోని సదుద్దేశ్యాన్ని గ్రహించి, ఆనాటి తన మొత్తం సంపాదన అయిన ఒక్క రూపాయినీ దానంచేసివేశాడు.

మందసాలో అగ్నిప్రమాదం

మందసా, మే 6: ఈ నెల 5వ తేదీ రాత్రి 12 గంటలకు చాకలివీధిలో అగ్ని ప్రమాదము జరిగి సుమారు 40 పూరిళ్లు కాలిపోయినవి. గాలి విపరీతముగా వుండుటచేతను, గ్రామస్థులు అతి కష్టముపైన, ధైర్యముతో అగ్నిని చల్లార్చగలిగారు సుమారు 7, 8 వేల రూపాయల ఆస్తినష్టం సంభవించి వుండవచ్చు కాలిపోయిన ఇళ్లన్నీ కార్మికులవి. కనుక వీరివారివి. అందరు రజకులే.

ఆంధ్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

శాసనసభ్యుల సమావేశానికి పూర్వమే జరపాలని విజ్ఞప్తి

వెంకటాపురం, మే 8: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు నేతృత్వం పొందాలని శ్రీరామచంద్రుడు గారిలా ప్రకటిస్తున్నారు

ఆంధ్రమంత్రులు సమష్టిగాను, వ్యక్తిగతంగాను చేసిన ప్రకటనలకు ఆంధ్రప్రజల తిరుగుల సమాధానం వెలువడినప్పుడు బాధ్యత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుసంఘమునకు ఎంతేనికలదు ఆంధ్రప్రజల అభీష్టములు సెరవేర్చుటకే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడిందంటూ శ్రీ యు తులు ఆల్లూరి సత్యనారాయణ రాజు, కెంగల్వరాయ నాయుడు గారలు చేసిన ప్రకటన ప్రశంసనీయం. ఈసమస్య పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డిగారు ప్రకటించిన సమాధానం, సమయాన్నుచిత ప్రశంసనీయులు బళ్లారి విషయంలో ఆంధ్ర వాయకుల కృషికి ఆంధ్రలోకం హర్షించినది ప్రదేశ్ కాంగ్రెసు ఉపసంఘం సమర్పించిన విజ్ఞప్తి విస్పష్టంగా వున్నది.

వీలు వెంట ఆంధ్రశాసన సభ్యుల సమావేశానికి పూర్వమే ఆంధ్రశాసన సభ్యులు, మంత్రులతో పాటు ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్యసమావేశం జరిపిన ఆంధ్ర రాష్ట్రంగురించి అందరు సమూలంగా చదవగల జరపడానికి అవకాశం లభించి, అందువలన ఆంధ్రప్రజలకు మేలు చేకూర గలదు.

చెరుకుపల్లిలో ప్రాతిపదికవిద్యాలయం

నెలకొల్పడానికి కృషి

చెరుకుపల్లి, మే 7 ఈ పూళ్ళోని హయర్, ఎలిమెంటరీ స్కూలువల్ల ప్రజలకు కలుగవలసినన్ని ప్రయోజనాలు కలుగనందువల్ల బేసిక్ విద్యా విధానం ప్రకారం ప్రాతిపదిక విద్యాలయం నెలకొల్పడానికై "చెరుకుపల్లి స్కూలు కమిటీ" అనే పేరుతో ఒక సంఘాన్ని రిజిస్టరు చేయించారు. ఆ సంఘం తొలిసారి ఈ నెల 6 వ తేదీన సమావేశమై ఇక్కడ సీనియర్ బేసిక్ స్కూలు స్థాపించేటందుకు కృషి చేయవలెనని, తీర్మానించి పాఠశాలకు కావలసిన స్థలం మొదలయిన వాటిని సేకరించడానికి ఉపసంఘాలను ఏర్పాటు చేశారు. ఈవిషయం గురించి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపే నిమిత్తం ఆ సంఘ కార్యకర్తలు త్వరలో మద్రాసు వెళ్ళనున్నారని తెలుస్తున్నది ఆ సంఘానికి పూలచిన కోటయ్యగారు గౌరవాధ్యక్షులుగానూ, సుగ్గిలం లింగయ్యగారు అధ్యక్షులుగానూ, అడ్డా వెంకటరత్నంగారు కార్యదర్శిగానూ, వై పాని సుబ్రహ్మణ్యం, గొల్లపూడి నారాయణమూర్తి, పెద్దింటి వెంకటవరదాచార్యులు ప్రభృతులు ఇతర పదవులకు ఎన్నికయినారు రాష్ట్రం మొత్తం మీద అతుకాల ఈ విద్యావిధానం అనులు జరిపిన గౌరవం చెరుకుపల్లికే రాగలదని ఆశింపబడుతున్నది. (స్వ వి.)

రైలు ప్రయాణీకుల కోర్కెలు

భీమవరం, మే 8 ఘ. గో. జిల్లా రైలు ప్రయాణీకుల సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ బి-వి రామారావు అధ్యక్షతన జరిగినది. పాలకొల్లు వీరవాసరం తణుకు నేస్తనపల్లి 'లూప్' లైన్లు నిర్మించి నిడదవోలు-నర్సాపురం మధ్య రైలుప్రయాణం కాలం తగ్గించాలనీ, నర్సాపురం నుంచి మద్రాసు వెళ్ళే ఒక రైలు పెట్టెను మెయిలుకు యేర్పాటు చేయాలనీ, అధికారులను కోరుతూ తీర్మానాలు చేశారు.

వేసంగి తరగతుల ప్రారంభం

పామర్రు, మే 8: వేసంగి ఆంధ్ర తరగతులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిచే విద్యాసంస్థలో ప్రారంభింపబడినవి మొత్తం 100 మంది విద్యార్థులు చేరారు 1952 లో జరిగిన సంఘటనలు, ఎన్నికల అనంతరం ప్రజావుద్యమాలు, పందికొండ పాకెట్టుకై ఆందోళన, పాటి శ్రీరాములు గారి ఆత్మార్పణ, ప్రజల తిరుగుబాటు నెహ్రూ ప్రకటన మున్నగునవి వివరిస్తూ భవిష్యత్తులో నూతనరాష్ట్రంలో ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పరచవలసిన అవశ్యకతను శ్రీ గోపాలకృష్ణయ్యగారు తరగతులను ప్రారంభిస్తూ వివరించారు. ఈతరగతులు 15 వ తేదీవరకు జరుగుతవి.

భాగవతారుకు సన్మానం

శ్రీకాకుళం, మే 7: శ్రీకాకుళం శ్రీరామ సేవాసంఘంవారు, బరంపురం వాస్తవ్యులు శ్రీ జన్నెల బాలవారాయణ భాగవతార్ గారు 'శివపురాణం' హరికథా కాలక్షేపము 30 రోజులు జరిపిన సందర్భమున వారికి రు 516/-లున్నూ, శ్రీకాకుళం విశ్వబ్రాహ్మణ సంఘము వారు బంగారు పతకమును బహుమతిగా యిచ్చారు. శ్రీ బొంపాడు రామచంద్రరావు సమర్పించిన పట్టుశాలువలను రామ సేవా సంఘంవారు బహూకరించారు.

అఖిలభారత ప్రకృతి వైద్య కళాశాల ప్రారంభోత్సవం

భీమవరం, మే 7: ఇదట శ్రీ రామకృష్ణప్రకృతి ఆశ్రమంలో స్థాపించబడిన అఖిలభారత ప్రకృతి వైద్య కాలకు నిన్న మహాత్మాగాంధీ పౌరకజాతీయనిధి దక్షిణ భారత్ శాఖ కార్యదర్శి శ్రీ యస్ యస్ యాజిగారు ప్రారంభోత్సవం జరిపారు శ్రీ పుచ్చా వెంకట్రామయ్యగారు యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు శ్రీ వి. కృష్ణంరాజుగారు విద్యార్థులకు అతిథులకు స్వాగతమిచ్చారు శ్రీ యాజిగారు ప్రసంగిస్తూ విద్యార్థులు మహత్మ్యాని నిర్మాణ కార్యక్రమాన్ని ప్రచారం చేయాలనీ, ఆయన మార్గాలను అనుసరించాలనీ పుద్బోధించారు శ్రీయుతులు కె అచ్యుతరావు, బలిజేపల్లి వెంకట్రావు, యం పట్టాభిరామయ్య, శ్రీమతి వెంకట్రావుగార్లు, ఉపన్యసించారు. ప్రణం, కుష్టు, మున్నగు సమస్యలకు నివారణకు తోడ్పడగల ప్రకృతి వైద్యప్రాముఖ్యతను శ్రీ చలపతిరాజుగారు వివరించారు. సభికులకు పండు పంచిపెట్టిన తరువాత డావి. కృష్ణంరాజుగారి వందనములతో కార్యక్రమం ముగిసింది ఆంధ్ర, రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, మున్నగు ప్రాంతాలనుంచి విద్యార్థులు వచ్చారు

అఖిలాంధ్ర దేశీయ వైద్య సమావేశం

విజయవాడ, మే 6: విజయవాడ దేశీయ వైద్య సంఘంవారి ఆయుర్వేద వైద్య గ్రంథాలయంలో వైద్య శ్రీ తొలుగంటి వెంకటరామయ్యచౌదరి గారి అధ్యక్షతన ఆంధ్రా స్టేటు దేశీయ వైద్య ప్రచారక సమితి సమావేశం జరిగింది సభలో ప్రచారక సమితి నిర్వాహకులు కవిరాజ మోహన్ గారు సమితి ఉద్దేశ్యములను వివరిస్తూ, దేశీయ వైద్యాన్ని ప్రభుత్వం తిరస్కరిస్తే ప్రోత్సాహమిచ్చి పనుకరించడం లేదని యితర వైద్యవిధానాలవే పోషించుచున్నదని నిరంతరం మనలో ప్రతివారు విచారిస్తూండడం పరిపాటి అన్నదేనని, మనలో తీర్చదిద్దిన కార్యక్రమంటూ ఒకటి యేర్పడిన తద్వారా దేశమంతటా ప్రజానీకంలో విశ్వాసం, పూనుగుతి మనం పొందడం యింతో అవసరమనీ అలాంటి పటిష్ఠమైన కార్యక్రమం మనం రూపొందించవలసి వుందనీ, మన పమైక్యతే నిరూపించుకొన్నవాడు, మన పురోభివృద్ధిని ప్రభుత్వం గుర్తించగలుగుతుందన్నారు నెల విడిచి పామువేసినట్లు మనకర్తవ్యం మనం నెరవేర్చుకుంటే, పురోభివృద్ధితప్పదని స్పష్టంచేశారు. ఆంధ్రా స్టేటు దేశీయ వైద్య ప్రచారక సమితి తన కార్యకలాపాలు నిర్వహించడానికి దేశమంతటా శాఖోపశాఖలు నెలకొల్ప ప్రయత్నిస్తుందన్నారు మనలో తరితిమ భేదాలనిస్మరించి సమైక్యతా దృష్టితో అఖిలాంధ్ర దేశీయ వైద్యసభి జరుపుకొనడానికి మనకర్తవ్యం ఆదరణలో పెట్టడానికి అంతా సహకరించి సంస్థ ప్రయోజనమునకు తోడ్పడమని కోరారు.

సభకు అధ్యక్షుడు వహించిన వెంకటరామయ్య చౌదరి గారు గ్రామాల్లో తామే కార్యక్రమం ఆచరణలో పెట్టుటకు ఆసాదిస్తూ అఖిలాంధ్ర దేశీయ వైద్యుల సమావేశం విజయవాడలో జరుపమని సూచించారు పిమ్మట శ్రీ నాగభూషణం, అప్పల దర పయ్యపాత్రుడు, శ్రీ రమణయ్యపాత్రుడు మొదలైనవారు మాట్లాడారు వెంటనే ఆహ్వాన సంఘం యేర్పరచుటకు తీర్మానించుటతో సభ ముగిసింది

కాళహస్తి పంచాయతీ

కొత్త అధికారుల పదవీ స్వీకారోత్సవం

కాళహస్తి, మే 8: స్థానిక పంచాయతీబోర్డు పాత అధ్యక్షులు, సభ్యులకు వీడ్కోలు, కొత్త సభ్యులు అధ్యక్షులకి స్వాగతం ఇచ్చే నిమిత్తం పంచాయతీ బోర్డు ఆఫీసు ఉద్యోగులు సభ ఏర్పాటు చేశారు పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జి వెంకటపతి నాయుడుగారు మాజీ అధ్యక్ష ఉపాధ్యక్షులకు కొత్త అధ్యక్షులకి పూలదండలు వేసి పత్రికలు చదివారు తదనంతరం సభ్యులందరు ప్రమాణం స్వీకరించారు.

బోర్డు మాజీ అధ్యక్షులు పి. వి రామచంద్రరావు, ఆర్ రాఘవులు, వెంకటపతినాయుడుగారలు సభలో ప్రసంగించారు. ఫోటో అనంతరం విందు జరిగింది. (స్వ వి)

శ్రీ జే. బాలయ్యనాయుడుగారికి వీడ్కోలు

కాళహస్తి, మే 8: శ్రీ జే బాలయ్యనాయుడుగారు (డిప్యూటి తహశీలుదారు) పుత్తూరుకు తాలూకా సప్లయి ఆఫీసరుగా బదిలీ అయిన సందర్భములో, కాళహస్తి పురప్రముఖుల తరపున, వీడ్కోలు సమ్మానము జరుపబడినది తేనీటివిందు అనంతరము సభకు శ్రీ జయరాంరావు పవార్ (పంచాయతీ బోర్డు అధ్యక్షులు) అధ్యక్షత వహించారు

శ్రీ సి ఈశ్వరయ్య శెట్టి, శ్రీ బాలయ్యనాయుడుగారిని, వారి స్థానానికి వచ్చిన శ్రీ సి శేషాంబరరావుగార్లను ఆహ్వానించుతూ సభికులకు పరిచయం చేశారు. సిబ్బందివారు ప్రసంగించారు.

మార్కాపురం పంచాయతీబోర్డు

కొత్తఅధ్యక్ష, సభ్యుల ప్రమాణ స్వీకారం

మార్కాపురం, మే 6: నిన్నటి మధ్యాహ్నం 11 గంటలకు ఈ పురపంచాయతీ సభ్యులు అధ్యక్షులు సమావేశమైనారు. అందులో నూతనాధ్యక్షులు డాక్టర్. వెంకటేశ్వర్లుగారు ప్రమాణస్వీకారం చేశారు. తిరుపతి సభ్యులు జనాబ్ షే యం. మహబూబ్ బేగ్, యస్ వి పత్తార్, మూర్తి చలమయ్య, మంచికంటి సుబ్బారావు, కె టి పరసింహాచారి, బచ్చు సుబ్బరాయుడు, పాల్వాది చెన్నయ్య, కుంభగిరి పాపిరెడ్డి, కె వి రత్నం, వి అచ్చయ్య, వై చన్నరాయుడు, వి జోసఫ్ గారలు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు గౌరవార్థం విందులు

స్థానిక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు వి రామకోటారెడ్డిగారిని సంతకల్లు రైల్వేపోలీసు ఇన్‌స్పెక్టరుగా మార్చిన సందర్భమున వారి గౌరవార్థం ఈ తాలూకా పోలీసు ఉద్యోగులు, వైశ్యసంఘమువారు, శ్రీ జి వి రమణ, ఎస్ వి కె నిలయం రీడింగురూము వారు రేపటి విందులు గత వాల్గుదినములుగా చేశారు. పై సందర్భములో ఆ సకమంది పురప్రముఖులు, ఉద్యోగులు హాజరయ్యారు.

విపరీతమైన జరిమానాలు

ఈ గ్రామంలోని రైతులు చాలామంది చెరువుక్రింద పొగు చేసిన భూములకు ఇరవై రెట్లుగా పెనాల్టీలు వేయవలసినదిగా ఉత్తరువులు వచ్చినట్లునూ, దానిపై పదిహేనురెట్లు నిర్ణయించి ధరంపలేని పెనాల్టీలు చెల్లించవలసినట్లు తాళీళులు ఇచ్చినందున చాలా ఆందోళన పడుతున్నారు దీని విషయమై అధికారులకు తంతిమూలకము గాను, మహజరుమూలకముగాను తెలుపుకొంటున్నారు. ఈ జరిమానాల కారణం ఈ చెరువు క్రింద భూమి నీరు పొందలకు అనుమతి లేనివాటికి నీరుపారించినవారని, పొగసు అయకట్టుకూడా జలభావమునే పండించుకొనే అవకాశం లేనట్లు అధికారులు అభిప్రాయపడినట్లు తెలియుచున్నది.

మార్కాపురంలో కొద్దిగ్రామవర్షం

మార్కాపురం, మే 6: కృష్ణ 8 వ తేదీన 72 సెంట్లవర్షం కురిసింది కోతకు సిద్ధంగావున్న చేలు పాడైనవి ఏప్రిల్ 2 అంగుళాల వర్షంకురిసి తాలూకాలో కొన్ని భాగములనేరువచ్చింది.

నంద్యాల-మార్కాపురంమధ్య నడచు బస్సులో ప్రయాణం చేస్తున్న ఒకమనిషి ఇక్కడ బస్సులోనుంచి దిగుతూ క్రిందపడి మరణించాడు ఆసుపత్రిలో చేర్చగా కొద్దిసేపటికి అతను చనిపోయాడు. (స్వ వి)

బరంపురం ద్విసభ్య నియోజక వర్గం

కాంగ్రెసు - కమ్యూనిస్టు తీవ్ర పోటీ

కటక్, మే 9: బరంపురం ద్విసభ్య నియోజకవర్గంనుంచి శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నిక సందర్భంలో దాఖలు చేయబడిన తొమ్మిది నామినేషన్ పత్రాలలో మూడింటిని రిటర్నింగ్ ఆఫీసరు నిరాకరించడంతో పెద్యూలు తిరగతుల స్థానానికి కాంగ్రెసు కమ్యూనిస్టు అభ్యర్థులు మధ్య తీవ్రపోటీ యేర్పడింది. జనసంఘ అభ్యర్థులు రామచంద్రమిశ్రా, దండపాణి దాసు, గార్ల ఎన్నిక కెల్లదని ట్రిబ్యునల్ యిచ్చిన తీర్పు ఫలితంగా యీ ఉప ఎన్నిక జరుగుతోంది. పెద్యూలు తిరగతుల స్థానానికి పోటి చేస్తున్న అభ్యర్థులు, శ్రీ మోహన నాయక్ (కాం) శ్రీ బైపాన నాయక్, (కమ్యూ) గార్లు జనరల్ స్థానానికి పోటీచేస్తున్న అభ్యర్థులు, శ్రీ బృందాబన్ నాయక్ (కాం) బిపాయకాచార్య (కమ్యూ) రామచంద్ర మిశ్రా (జన) డా జగన్నాధరావు (స్వ)

శ్రీ నారాయణమూర్తిగారి పేరు వోటర్ల జాబితాలో లేదనే కారణం చేత అయన నామినేషన్ నిరాకరించారు వీరు గతశాసనసభలో సభ్యులు ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికలలో పోటీచేశారు. కాని ఆయన పేరు జాబితాలో లేదు. బరంపురం మున్సిపల్ వార్డుల పునర్విభజన మూలంగా యిలా జరిగింది

పరిరక్షణచేయబడిన జాబితా పరిగా ప్రచురించబడలేదనీ, పరిరణలు, అదనంగా చేర్చబడినవేర్లు లేనుగా ప్రచురింపలేదనీ, అందువలన యీ జాబితా పరైనది కాదనీ శ్రీ నారాయణమూర్తిగారి వాదన 1950 సం॥ ప్రజాప్రాతినిధ్య చట్టంక్రింద పాత జాబితాయే లెక్కలోకి తీసుకోవాలనీ వాదించారు. కాని రిటర్నింగ్ ఆఫీసరు వీరి నామినేషన్ నిరాకరించారు

పోటీ మగతా యిద్దరు అభ్యర్థులు, కొంటారు నాయక్, ఇజ్రాన్ గార్లు మేజిస్ట్రేటువద్ద పెద్యూలు తిరగతుల అభ్యర్థులుగా డిక్లరేషన్ పొందలేదనే కారణంచేత వారి నామినేషనులు నిరాకరించబడినవి. (స్వ. వి.)

విశాఖ రేవులో సరుకు దిగుబాటుకు ఆటంకం

గిడ్డంగి కార్మికుల సమ్మె ఫలితంగా

విశాఖపట్నం మే 9: గడచిన రెండురోజులుగా రిక్షా అండ్ కంటెనీకి చెందిన గిడ్డంగికూలీల సమ్మె చేస్తున్నందున కొచ్చిన్‌కు వెళ్ళవలసిన 80 వేల బస్తాల ఆహారధాన్యాలు, ఒరిస్సానుంచి వచ్చిన 10 వేల బస్తాల బియ్యం రేవులో దిగబడిపోయినవి.

మామూలుగా 200 పౌనులు బరువు గల బస్తా మోసేనుకి 1 కి రు 8-7-0 యిస్తున్నారు. కాని యీ మధ్య బస్తా బరువు సమంగా వుండక సుమారు 240 పౌనులు దాకా బరువువున్నందున కూలీ ఒక్కొక్కరికి రు 6-14-0 లు యివ్వాలని కూలీలు కోరుతున్నారు బరువునుబట్టి యిస్తామని అధికారులు అంటున్నారు కూలీలు తిను పూర్తి జీతం ముందే తీసుకున్నారు స్వ వి

'దేశ, మానవస్వాతంత్ర్యాలు శాంతికన్నా ముఖ్యమైనవి'

తిరువనంతపురంలో అడ్లాయ్ స్టీవెన్సన్ ప్రసంగం

తిరువనంతపురం, మే 8: ప్రస్తుత తరానికి శాంతి అత్యంత ముఖ్యమైనదే అయితే దేశస్వాతంత్ర్యము, మానవ స్వాతంత్ర్యమూ అంతకంటే ముఖ్యం అని అమెరికా డెమొక్రాటిక్ పక్ష నాయకుడు అడ్లాయ్ స్టీవెన్‌సన్ ఇవ్వాళ ఇక్కడ అన్నారు భారత ప్రజల శాంతి కాముకతకు ఈ భావమే కారణమని తమ అభిప్రాయమన్నారు.

ఈయన మద్రాసునుంచి ఇవ్వాళే ఇక్కడికి వచ్చారు సుందరమైన నులబరుకోస్తాను చూడాలనే తమ చిరవాంఛితం ఈ నాటికి నెరవేరిందని సంతోషం వెల్లడించారు.

తాడేపల్లిగూడెంలో తంతి శిక్షణాలయం

తాడేపల్లిగూడెం, మే 8: స్థానిక పార్టుహోండ్ టైపు శిక్షణాలయంలో ఈ వేళ పుదయం (పెరిగ్రాఫ్) తంతి వార్తలు పంపించే విద్యలో శిక్షణ నిచ్చే కొత్త శాఖకు డాక్టర్ ఎస్ ఆర్ అత్తిలిగారు ప్రారంభోత్సవం జరిపారు ఈ శిక్షణాలయంలో సంవత్సరానికి రెండు జట్ల విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. జట్టుకు 25 మంది విద్యార్థులను తీసుకొంటారు 1941 వ సంవత్సరంనుంచి విద్యార్థులకు పార్టుహోండ్, స్టైప్ రైటింగ్ విద్యలలో శిక్షణ ఇచ్చే నిమిత్తం ఈ సంస్థ చేసిన కృషిని డాక్టరు అత్తిలిగారు తమ ప్రారంభోపన్యాసంలో ప్రశంసించారు. మాతృభాషలో టైపు, పార్టుహోండ్రులలో శిక్షణ నిచ్చే శాఖను కూడా నెలకొల్పడానికి ఈ సంస్థవారు కృషి చేస్తున్నారు.

ఆలూరుతాలూకా పంచాయతీ అధ్యక్షుల సంఘం యేర్పాటు

ఆలూరు, మే 7: ఆలూరుతాలూకా పంచాయతీ మహాసభ శ్రీ కె లక్ష్మణాచార్యులగారి అధ్యక్షతన సమావేశమై దిగువవారితో ఆలూరు తాలూకా పంచాయతీబోర్డు అధ్యక్షుల సంఘము ఏర్పరచుకొన్నారు

అధ్యక్షులు-(జొహరాపురం పంచాయతీబోర్డు (ప్రెసిడెంటు) శ్రీ డి హనుమంతరెడ్డి, కార్యదర్శి శ్రీ యస్ వి వీరపరెడ్డి (ఆలూరు), కోశాధికారి శ్రీ పి విరూపాక్షిరెడ్డి (చిప్పగిరి) బళ్లారి తాలూకాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలసినదిగా తీర్మానిస్తూ, తీర్మానాన్ని తంతిమూలముగా, హైద్రాబాదు ప్రధాన న్యాయమూర్తులైన శ్రీ లక్ష్మీశంకరమిశ్రాగారికి పంపారు. పంచాయతీబోర్డులకు బలయు సిబ్బందిని మంజూరు చేయవలసినన్నీ, సమిష్టికృషికై పంచాయితీ క్లబ్బును ఆలూరులో నిర్మించాలనీ తీర్మానించారు పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, చాకచక్యంతో నడిపించిన, డెప్యూటీ పంచాయతీ ఆఫీసరుగారిని సభవారు కొనియాడుతూ తీర్మానించారు. ఫలహారానంతరం, శ్రీ లక్ష్మణాచార్యుల వందన వాచకంతో సభ ముగిసింది

విద్యాసాగర గ్రంథాలయ ప్రారంభోత్సవం

కాకినాడ, మే 6: కచేరిపేట యువజన సంఘంవారు స్థాపించిన విద్యాసాగర గ్రంథాలయానికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి వి కె రావుగారు నేడు ప్రారంభోత్సవం జరిపారు సిమ్మట అల్పాహారవిందు జరిగింది గ్రంథాలయమునకు ఆర్థికముగా సహాయము చేయించగలనని శ్రీ రావుగారన్నారు

మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం

అయిలెండ్ పోలవరం, మే 8. బోర్డు మాధ్యమిక పాఠశాల ద్వితీయ వ